జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

నిజామాబాద్ | గురువారం 7 మే 2026 | సంపుటి : 16 | సంచిక : 93 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## కామారెడ్డి జిల్లాలో పేకాట,చిత్తు బొత్తులపై

# పోలీసుల ఉక్కుపాదం



కామారెడ్డి జిల్లాలో చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలో, బుధవారం సాయంత్రం కామారెడ్డి సి.సి.ఎస్ పోలీసు సిబ్బంది దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో రాఘవపూర్ గ్రామ శివారులో నిర్వహించిన ఆకస్మిక దాడిలో చిత్తు బొత్తు (జూదం) ఆడుతున్న ముఠాను అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడిలో మొత్తం 09 మందిని పోలీసులు అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి చిత్తు బొత్తు కాయిన్స్, రూ. 73,110/- నగదు, 02 మోటార్ సైకిళ్లు మరియు 06 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు దేవునిపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతోంది.

## అయిల్ ఫామ్ సాగుతో

# రైతులకు అధిక ఆదాయం



కామారెడ్డి జిల్లా తాడ్వాయ్ మండలం ఏండ్రియల్ గ్రామ శివారులో రైతు బొక్క హన్మాండ్లు మూడున్నర ఎకరాలలో సాగు చేస్తున్న అయిల్ ఫామ్ తోటను బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సందర్శించారు. తోటలో మొక్కల పెరుగుదల, నిర్వహణ విధానాలు, సాగు పద్ధతులను పరిశీలించిన కలెక్టర్ పంట అభివృద్ధిపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతు బొక్క హన్మాండ్లు మాట్లాడుతూ, 2022 సంవత్సరంలో మూడున్నర ఎకరాలలో అయిల్ ఫామ్ పంటను ప్రారంభించినట్లు తెలిపారు. మూడున్నర ఎకరాలలో అయిల్ ఫామ్‌తో పాటు అంతర్ పంటలుగా కూరగాయలు, సోయా, ఆకుకూరలు, పండ్ల తోటలను సాగు చేస్తూ ఏడాదికి సుమారు రూ.1.20 లక్షల ఆదాయం పొందుతున్నట్లు తెలిపారు.



## పెళ్లి సంబరాలకు బయలుదేరిన కుటుంబానికి

# రోడ్డు ప్రమాదం

- కామారెడ్డి శివారులో కల్వర్టును ఢీకొట్టిన కారు
- ఎనిమిది మందికి గాయాలు -- ముగ్గురు చిన్నారులు సహా
- ఇద్దరి పరిస్థితి విషమం
- పెళ్లి సంతోషం క్షణాల్లో విషాదంగా మారింది

# మార్కెట్లోలిడిమాండ్ ఉన్న పంటల వైపు రైతులు మొగ్గు చూపాలి

## ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడి

**నిజామాబాదు రూలర్ ( ప్రజా జ్యోతి )మే 6**
ఏఎంసీ లో నిర్వహించిన రైతు వారోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే
రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత
ప్రగతి నివేదికలు చదివి వినిపించిన అధికారులు
అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచన
సహకార సంఘాలు అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయని వెల్లడి డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలని సూచన
ఉద్యానవన పంటల వైపు మొగ్గు చూపాలి
రాష్ట్ర ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి అభిప్రాయాలు వ్యక్తం చేసిన రైతులు
ప్రభుత్వం కల్పించే సదుపాయాల పై హర్షం

**రైతు వారోత్సవాల్లో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి** రైతులు మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంటలు పండిస్తే మంచి లాభాలు వస్తాయని ఆ దిశగా అన్నదాతకు పంటలు సాగు చేయాలని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం రైతు వారోత్సవ కార్యక్రమాన్ని మార్కెట్ కమిటీ లో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి నేతృత్వంలో నిర్వహించగా ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వ్యవసాయ సహకార సంఘాల అధికారులు తమతమ పరిధిలో రైతుల సంక్షేమార్థం చేపట్టిన కార్యక్రమాల పై ప్రగతి



నివేదికను చదివి వినిపించారు. వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు వ్యవసాయ ఉత్పత్తులు, పరికరాలతో పాటు స్వల్పకాలిక రుణాలు అందజేయడం జరిగిందని అధికారులు వివరించారు.అటు రైతులకు ప్రశంస పత్రాలు అందజేసి సత్కరించారు.అంతకుముందు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఈ మేరకు ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి పెద్దపీట వేస్తూ.. వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు కావలసిన అన్ని రకాల వెసులుబాటులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా మార్కెట్ లో అన్ని ఏర్పాటు కల్పించడం జరిగిందన్నారు. ఏవైనా లోపాలు ఉంటే వాటిని కూడా పరిష్కరిస్తామని చెప్పారు.
అటు జిల్లా జిల్లా రైతులకు విస్తృత సూచనలు చేశారు. మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంటలను దృష్టిలో పెట్టుకుని సాగు చేస్తే మంచి లాభాలు పొందవచ్చని సూచించారు. భూసార పరీక్షలు నిర్వహించి దానికి అనుగుణమైన పంటలను సాగు చేస్తే రైతులకు ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. కూరగాయలు,ఉద్యానవన పంటలు, ఇతరత్రా డిమాండ్ గల



పంటల వైపు రైతులు మొగ్గు చూపాలని పిలుపునిచ్చారు. పంటమార్పిడి ద్వారా భూసారం పెరుగుతుందని తెలిపారు. రైతులకు అన్ని విధాలుగా సలహాలు ఇవ్వడానికి వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు, అధికారులు అందరు అందుబాటులో ఉన్నారని అన్నారు . ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని అనుకూలమైన పంటలను రైతులు పండించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్ని రకాలుగా అండగా ఉంటూ... ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. జిల్లాలో చైతన్యమైన రైతులు ఉన్నారని అందుకే జిల్లాకు వ్యవసాయ కళాశాలను కూడా మంజూరు చేయించడం జరిగిందని గుర్తు చేశారు. ఇలా రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందుకు వెళు ంటే కేంద్ర ప్రభుత్వం ప్రతి విషయంలో అడ్డంకులు సృష్టిస్తోందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి,వైస్ చైర్మన్ రాంచందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అమృతాపూర్ గంగాధర్,ప్రధాన కార్యదర్శి పొలసాని శ్రీనివాస్, ఉమ్మాజి నరేష్, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు మోపాల్ సాయిరెడ్డి, ఆర్మూర్ బాల్ రాజు, డివిజన్ నంబర్ 1 కార్పొరేటర్ అగ్గు భోజన్న, ఫిషరీస్ శ్రీనివాస్,హన్మండ్లు, మోహన్, చెలిమె శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, డైరెక్టర్లు , వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ యూనివర్సిటీ భూములను తిరిగి రప్పించుటకై వీసీ కృషి చేయాలి

## దివీసీకి విద్యార్థి సంఘాల డిమాండ్

**నిజాంబాద్ రూలర్ ( ప్రజా జ్యోతి)మే 6** వ్యవసాయ కళాశాలకు కేటాయించిన, తెలంగాణ యూనివర్సిటీకి చెందిన 100 ఎకరాల భూమి బదలాయింపును వెంటనే వెనక్కి రప్పించుటకై కృషి చేయాలని, డిమాండ్ చేస్తూ౹ాణఖాఖ, ౹ాఖీ×, ఛీూఖ×, ౹ా౫ూఖ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ యాదగిరి రావు గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పి. డి ఎస్.యు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.అనిల్ కుమార్ , ఏఐపీఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.అనిల్ లు మాట్లాడుతూ, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం అనుబంధంగా నిజామాబాద్ జిల్లాకు వ్యవసాయ కళాశాలను మంజూరు చేయడంతో చాలా సంతోషకరమన్నారు. అయితే ఈ వ్యవసాయ కళాశాలకు తెలంగాణ యూనివర్సిటీకి చెందిన 100 ఎకరాల భూమిని కేటాయించి, బదలాయింపులు చేయడం అన్యాయమన్నారు. ఆదర్శ వ్యవసాయ పద్ధతులలో నిజామాబాద్ జిల్లాకు దేశంలోనే ముఖ్యంగా ఉమ్మడి రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు ఉన్నదనీ, సంప్రదాయ పంటలే కాకుండా వాణిజ్య పంటలు ఆధునిక పద్ధతుల్లో పండిస్తూ జిల్లా రైతులు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన వ్యవసాయ కళాశాలతో మరిన్ని పరిశోధనలు, సౌకర్యాలు జిల్లా రైతాంగానికే కాకుండా చుట్టుపక్కల జిల్లాల రైతాంగానికి ఉపయోగపడతాయన్నారు. కానీ ఈ కళాశాలను తెలంగాణ యూనివర్సిటీలో నెలకొల్పడం అంటే రెండింటి వెనుకబాటుకు ప్రభుత్వమే కుట్రలు చేయడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ యూనివర్సిటీకి ఇప్పటికీ ఇంకా సమర్థవంతమైన భవన సదుపాయాలు, ఇతర సౌకర్యాలు కల్పించబడలేదన్నారు. యూనివర్సిటీ అనుబంధంగా మరిన్ని కొత్త కోర్సులు రావలసిన అవసరం ఉన్నదన్నారు. అందుకు ఇంకా భవనాలు నిర్మాణం కావలసి ఉంటుందన్నారు. ఇప్పటికే ఇక్కడ నీటి సదుపాయం కూడా అంతంత మాత్రంగానే ఉందనీ, యూనివర్సిటీ అభివృద్ధికి మరిన్ని నిధులు, సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉన్నదన్నారు. అందుకు ప్రభుత్వం తోడ్పాటు ఇవ్వాలన్నారు.



వ్యవసాయ కళాశాల తెలంగాణ యూనివర్సిటీ అనుబంధ కాలేజీ కాదనీ, వ్యవసాయ కళాశాల పరిధి పెరిగే అవకాశం ఉన్నదన్నారు. భవిష్యత్తులో ప్రయోగాత్మక పంటలు పండించడం, పరిశోధనలు చేయాల్సిన అవసరం ఉంటుందన్నారు. అందుకు సమర్థంగా నీటి సదుపాయం, భూమి సదుపాయం, ఇతర వనరుల సదుపాయం అవసరమన్నారు. ఇవేవీ తెలంగాణ యూనివర్సిటీలో సమృద్ధిగా లేవన్నారు. రెండు విభిన్నమైన యూనివర్సిటీలను ఒకే ప్రాంగణంలో నిర్వహించడం రెండింటి అభివృద్ధికి తీవ్ర ఆటంకం ఏర్పడుతుందన్నారు. వ్యవసాయ కళాశాలకు జాతీయ రహదారికి ఆనుకుని, జక్రాన్ పల్లి మండల పరిధిలో ప్రభుత్వ భూములు ఉన్నాయన్నారు. వ్యవసాయ కళాశాలలతో ఈ ప్రాంతమంతా భవిష్యత్తులో ఎడ్యుకేషన్ హబ్ గా మారే అవకాశం పుష్కలంగా ఉందన్నారు. కావున తెలంగాణ యూనివర్సిటీ భూములను వ్యవసాయ కళాశాలకు బదలాయింపు చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని, వ్యవసాయ కళాశాలకు యూనివర్సిటీ భూములు కాకుండా ప్రత్యేకంగా ప్రభుత్వ భూమిని కేటాయించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రభుత్వం ఈ విషయమై పున: పరిశీలన చేయకపోతే జిల్లా విద్యార్థులను, ప్రజలను, రైతులను ఐక్యం చేసి ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో౹ాణఖాఖ జిల్లా అధ్యక్షులు కర్క గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ విగ్నేష్, ఎన్ఎస్ యు.ఐ తెలంగాణ యూనివర్సిటీ అధ్యక్షులు శ్రీశైలం లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణం వెల్ఫేర్ పోర్టును కార్మికులు సద్వినియోగం చేసుకోవాలి






**కోటగిరి, మే 6, ప్రజా జ్యోతి.** కోటగిరి మండల కేంద్రంలో కార్మిక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పాలన 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ నెల ఒకటో తేదీ నుంచి 10వ తేదీ వరకు భావన నిర్మాణ కార్మికుల సమావేశాలను నిర్వహిస్తూ వెల్ఫేర్ బోర్డు ద్వారా కార్మికులకు ప్రభుత్వం అందించే పథకాలను అవగాహన కల్పిస్తున్నామని బుధవారం నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన దాకా సహాయ అధికారి నరేందర్ రాజుగారు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశానికి ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు దుబాస్ రాములు అధ్యక్షత వహించగా కార్మిక శాఖ సహాయ అధికారి నరేంద్ర రాజుగారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కార్మిక శాఖ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డులో సభ్యులుగా చేరుస్తూ వారికి అనేక ప్రభుత్వ పథకాలను అందించడం జరుగుతుందని కార్మికులు సహజ మరణం చెందిన కార్మిక కుటుంబానికి రెండు లక్షల ఆర్థిక సహాయం, యాక్సిడెంట్ ద్వారా మరణం పొందిన కుటుంబానికి 10 లక్షల ఆర్థిక సహాయంతో పాటు భవన నిర్మాణ బోర్డులో సభ్యులుగా చేరిన పదవ తరగతి పాస్ అయిన వారి కి నాక్ మరియు ఏటీసీ ద్వారా వృత్తిలో నైపుణ్యం కల్పిస్తూ వారికి విదేశాలకు ఉపాధి కోసం పంపిస్తూ కార్మిక శాఖ బాధ్యతగా లక్షల రూపాయల వేతనాల్ని కూడా ఇప్పించడం జరుగుతుందని. భవన నిర్మాణ కార్మికుల కుటుంబ సభ్యులు కాన్పులకు 30 వేల రూపాయల ఆర్థిక సహాయం ఇవ్వడం జరుగుతుందని రెండు పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం ఇవ్వడం జరుగుతుందని, భవన నిర్మాణ కార్మికులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమానికి విశిష్టాథితులుగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వై .ఓమయ్య హాజరై కార్మికులు సభ్యత్వ నమోదులో ఎదుర్కొంటున్న సమస్యలు వెల్ఫేర్ బోర్డు ద్వారా కార్మికులకు రావలసిన లబ్ధిని పెంచాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు పి సుధాకర్, ఏవిఠల్ గౌడ్ ఏఐటీయూసీ మండల కార్యదర్శి నల్ల గంగాధర్ నాయకులు ప్రసాద్, నీలి శంకర్, వీరేశం,రాజు, చాకలి రాజు, తదితరులు పాల్గొన్నారు..

## తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో ఖాతాదారులకు అవగాహన సదస్సు



**సిరికొండ ( ప్రజా జ్యోతి )మే 6** సిరికొండ మండలం గడ్కోల్ గ్రామంలో సి ఎఫ్ ఎల్ ఆధ్వర్యంలో మరియు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది మరియు దీని ముఖ్య ఉద్దేశం ప్రధానమంత్రి స్కీమ్స్ ప్రతి ఒక్కరు చేయించుకోవాలి అని మరియు కేవైసీ వికేవైసీ ఇన్సూరెన్స్ హౌసింగ్ లోన్ మరియు క్రాఫ్ లోన్ అందరు వినియోగించుకోవాలని సి ఎఫ్ ఎల్ పి శ్రీనివాస్ తెలిపారు మరియు టి జి బి మేనేజర్ టి శ్రీనివాస్ మరియు సర్పంచ్ సంద్ర లతా శంకర్ గారు మరియు ఉప సర్పంచ్ రొక్కం సంపత్ గారు అటెండ్ కావడం జరిగింది మరియు బ్యాంకింగ్ గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని తెలియజేయడం జరిగింది

## సిరికొండ తెలంగాణ ఆదర్శ పాఠశాలలు శిక్షణ శిబిరం

**సిరికొండ ( ప్రజా జ్యోతి )మే 6** సిరికొండ పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల సిరికొండలో జిల్లా విద్యా అధికారి ఆదేశానుసారం ఈనెల 11 నుండి 25 మే వరకు వేసవి శిక్షణ శిబిరంను నిర్వహించనున్నారు సిరికొండ మండలంలోని 6వ తరగతి నుండి9వ తరగతి కి చెందిన ఆదర్శ పాఠశాల విద్యార్థులతో పాటు ఇతర పాఠశాల విద్యార్థులు కూడా శిక్షణ పొందవచ్చు,



క్రీడలు, సంగీతం, నృత్యం, చిత్రలేఖనం, మొదలగు అంశాలపై శిక్షణ ఉండండి 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించబడును, ఆసక్తి గల విద్యార్థులు పాఠశాలలో సంప్రదించాల్సిందిగా లేదా 9290559309, లేదా9490771237 ఫోన్ నెంబర్ లకు ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా ప్రిన్సిపల్ రాజేష్ రెడ్డి తెలిపారు

## పలు వివాహాలకు హాజరైన ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి



**నిజాంబాద్ రూలర్( ప్రజా జ్యోతి)మే 6** నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు నిజామాబాద్ రూరల్ నియోజవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి బుధవారం పలు వివాహ వేడుకలకు హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడి ప్రవీణ్ రెడ్డి కూతురు వివాహం డిచ్ పల్లి శివారులోని సుగుణ గార్డెన్ లో నిర్వహించగా ఎమ్మెల్యే పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం అమృతా గార్డెన్ లో జరిగిన కాంగ్రెస్ నాయకులు ఎరుకుల్ల శ్రీనివాస్ కూతురి వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వైవాహిక జీవితం ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు.అటు లిభూమ్ రెడ్డి గార్డెన్‌లిలో సందగిరి విక్రమ్ రెడ్డి కుమారుడి వివాహం జరగగా ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. గార్డెన్ లో కాంగ్రెస్ నాయకులు రంగు అశోక్ కూతురి వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం డిచ్ పల్లి మండలం కొరట్ పల్లి గ్రామానికి చెందిన బైరి మోహన్ కూతురి వివాహం స్థానిక జూ× చర్చ్ లో నిర్వహించగా ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అమృతాపూర్ గంగాధర్,ప్రధాన కార్యదర్శులు పొలసాని శ్రీనివాస్,భాస్కర్ రెడ్డి, పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్, ఫిషరీస్ చైర్మన్ శ్రీనివాస్, ఉమ్మాజి నరేష్, మోహన్, రాంచందర్ గౌడ్, హన్మండ్లు,ఆయా గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 10000 డిమాండ్ చేస్తూ.రూ.7,000 లంచం తీసుకుంటూ ఎస్సై భాస్కర్ చారి అరెస్ట్ ఏసీబీ ట్రాప్.

**ప్రజా జ్యోతి. బోధన్ మే. 6...** నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు బుధవారం నిర్వహించిన ట్రాప్ ఆపరేషన్‌లో ఎస్సై భాస్కర్ చారి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ఒక కేసులో అనుకూలంగా వ్యవహరించేందుకు రూ.7,000 లంచం స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు అతడిని అదుపులోకి తీసుకున్నారు.
ఫిర్యాదు అందుకున్న ఏసీబీ అధికారులు ముందస్తుగా ప్రణాళిక రూపొందించి, నిర్ణయించిన ప్రదేశంలో ట్రాప్ ఏర్పాటు చేశారు. లంచం తీసుకుంటున్న సమయంలో ఎస్సైని పట్టుకుని, అతడి వద్ద నుంచి నగదును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నారు. ఈ ఘటన బోధన్ పట్టణంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అవినీతికి పాల్పడే అధికారులపై కఠిన చర్యలు తప్పవని ఏసీబీ అధికారులు హెచ్చరించారు.



# అయిల్ ఫామ్ సాగుతో రైతులకు అధిక ఆదాయం

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**కామారెడ్డి ప్రతినిధి మే 06. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా తాడ్వాయ్ మండలం ఏంద్రియల్ గ్రామ శివారులో రైతు బొక్క హన్మాండ్లు మూడున్నర ఎకరాలలో సాగు చేస్తున్న అయిల్ ఫామ్ తోటను బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సందర్శించారు. తోటలో మొక్కల పెరుగుదల, నిర్వహణ విధానాలు, సాగు పద్ధతులను పరిశీలించిన కలెక్టర్ పంట అభివృద్ధిపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతు బొక్క హన్మాండ్లు మాట్లాడుతూ, 2022 సంవత్సరంలో మూడున్నర ఎకరాలలో అయిల్ ఫామ్ పంటను ప్రారంభించినట్లు తెలిపారు. మూడున్నర ఎకరాలలో అయిల్ ఫామ్‌తో పాటు అంతర్ పంటలుగా కూరగాయలు, సోయా, ఆకుకూరలు, పండ్ల తోటలను సాగు చేస్తూ ఏడాదికి సుమారు రూ. 1.20 లక్షల ఆదాయం పొందుతున్నట్లు తెలిపారు.

అయిల్ ఫామ్ సాగుకు ఉద్యానవన శాఖ ద్వారా గత నాలుగు సంవత్సరాలుగా ఎకరానికి రూ. 4,200 చొప్పున సబ్సిడీ అందించడంతో పాటు డ్రిప్ పరికరాలు కూడా మంజూరు చేసినట్లు రైతు వివరించారు. ప్రభుత్వ సహకారంతో సాగు ఖర్చులు తగ్గి, దిగుబడి పెరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం అయిల్ ఫామ్ పంట ధర టన్నుకు సుమారు రూ. 23,000 ఉండగా, ఎకరానికి 10 నుంచి 12 టన్నుల వరకు దిగుబడి ఉంటుందని రైతు ఆనందం వ్యక్తం చేశారు. దీర్ఘకాలికంగా లాభదాయకమైన పంటగా అయిల్ ఫామ్ రైతులకు మంచి ఆదాయ వనరుగా మారుతోందన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సంప్రదాయ పంటలతో పాటు మార్కెట్ డిమాండ్ ఉన్న వాణిజ్య పంటలు, అంతర్ పంటల సాగు ద్వారా రైతులు ఆదాయాన్ని పెంచుకోవచ్చని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, సాంకేతిక సలహాలను వినియోగించుకొని మరిన్ని రైతులు అయిల్ ఫామ్ సాగుపై ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎస్ఓ జ్యోతి, సిపిఓ, డిఎల్పిఓ, ఎమ్మార్వో ల, ఎంపీవో, సర్పంచ్ సంబంధిత శాఖల అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**కామారెడ్డి ప్రతినిధి మే 06. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం ఏంద్రియల్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. గ్రామంలోని లబ్ధిదారురాలు పడమటి కౌసల్య నిర్మించుకుంటున్న ఇంటి పనులను సందర్శించి నిర్మాణ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడిన కలెక్టర్, ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసుకోవాలని సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్దేశిత గడువులోగా ఇళ్లను పూర్తి చేసి గృహ ప్రవేశాలు చేసుకోవాలని తెలిపారు. లబ్ధిదారురాలు పడమటి కౌసల్యను కలెక్టర్ ఇంతకు ముందు ఎక్కడ నివాసం ఉండేవారని, ప్రస్తుతం ఎదుర్కొంటున్న పరిస్థితులు, ఇంటి నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయంతో సొంత ఇల్లు కల నెరవేరుతోందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ వసతి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాల్లో గుడిసెలు లేకుండా, ప్రతి కుటుంబం పక్కా ఇంటిలో నివసించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గుడిసెలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిడి హౌసింగ్ విజయపాల్, సంబంధిత అధికారులు, ఎమ్మార్వో, గ్రామ సర్పంచ్ స్థానికులు పాల్గొన్నారు.

# చిన్న మల్లారెడ్డిలో ప్రజాసేవకు నిదర్శనం

- చలివేంద్రం ఏర్పాటు -- రైతు వారోత్సవాలు నిర్వహణ
- ప్రజల దాహార్తి తీర్చేందుకు తాగునీటి సదుపాయం
- రైతులకు ప్రభుత్వ పథకాలు, వ్యవసాయ సూచనలపై అవగాహన
- గ్రామాభివృద్ధి, రైతు సంక్షేమమే లక్ష్యమన్న అధికారులు





**కామారెడ్డి, రూరల్ మే 6 (ప్రజాజ్యోతి):** వేసవి ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న వేళ ప్రజలకు ఉపశమనం కలిగించే దిశగా కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచారు. గ్రామ సర్పంచ్ భీమయ్యల లక్ష్మి చలివేంద్రాన్ని ప్రారంభించి గ్రామ ప్రజలకు, ప్రయాణికులకు చల్లని స్వచ్ఛమైన తాగునీరు అందేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ భీమయ్యల లక్ష్మి మాట్లాడుతూ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని గ్రామపంచాయతీ తరఫున ఎప్పటికప్పుడు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. మండుతున్న ఎండల్లో గ్రామ ప్రజలు, రహదారిపై ప్రయాణించే ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఈ చలివేంద్రం ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం తమ ప్రథమ కర్తవ్యమని ఆమె స్పష్టం చేశారు. చలివేంద్రం ప్రారంభోత్సవంలో గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రామపంచాయతీ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అభినందించారు. ఎండాకాలంలో ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఇదే సందర్భంగా చిన్న మల్లారెడ్డి రైతు వేదికలో ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా మన రైతు వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. రైతులకు వ్యవసాయాభివృద్ధి, ప్రభుత్వ పథకాలు, సహకార శాఖ సేవలు, పంటల నిర్వహణ, సాగులో సాంకేతిక పద్ధతులపై అవగాహన కల్పించారు. కామారెడ్డి క్లస్టర్ అధికారి షేక్ చాంద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సహకార శాఖ ద్వారా రైతులకు అందుతున్న సేవలను వివరించారు. రైతుల ఆర్థికాభివృద్ధికి సహకార సంఘాల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. అనంతరం ఏడీఏ కామారెడ్డి, ఎంఏఓ, ఏఈఓ, మానిటరింగ్ అధికారులు రైతులకు పంటల ఎంపిక, సాగు విధానాలు, ఎరువుల వినియోగం, పురుగుమందుల జాగ్రత్తలు, మార్కెటింగ్ అవకాశాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. రైతులు వ్యవసాయంలో నూతన పద్ధతులు అవలంబించి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిన్న మల్లారెడ్డి పరిధిలోని పలు గ్రామాల సర్పంచులు, ఏఎంసీ కామారెడ్డి, బిక్కనూరు చైర్మన్లు, కామారెడ్డి సంఘ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామపంచాయతీ సెక్రటరీ, మహిళా సంఘాల ప్రతినిధులు, రైతులు, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఒకవైపు ప్రజల కోసం చలివేంద్రం ఏర్పాటు చేయడం, మరోవైపు రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం గ్రామాభివృద్ధికి తోడ్పడే శుభపరిణామమని అభిప్రాయపడ్డారు. ప్రజా సంక్షేమం, రైతు అభ్యున్నతి కోసం గ్రామస్థాయిలో చేపడుతున్న చర్యలు ఆదర్శప్రాయమని కొనియాడారు.

## అత్యవసర సమయంలో అండగా.. సీఎం సహాయనిధి

**3 లక్షల ఎల్.ఓ.సి లెటర్ ను అందజేసిన ఎమ్మెల్యే డా.ఆర్. భూపతి రెడ్డి**



**సిరికొండ ( ప్రజా జ్యోతి)మే 6** నిరుపేదలకు అత్యవసర సమయంలో కొండంత అండగా ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగపడుతుందని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి పేర్కొన్నారు. సిరికొండ మండలం గడ్కోల్ గ్రామానికి చెందిన కల్లెం సులోచన లి అనారోగ్య సమస్యలతో.. హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 3 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు సూచించారు. దీంతో లిరూ. 3లక్షల సంబంధించి ఎల్.ఓ.సి లెటర్ ను బాధిత కుటుంబ సభ్యులలకు ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో బుధవారం అందజేశారు. ఈ మేరకు బాధిత కుటుంబ సభ్యులు ,ఎమ్మెల్యే, డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి గారికికు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెలమ భానుచందర్ రెడ్డి, వెల్మ రాజేందర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కలిసిన అల్ ఇండియా బంజారా సేవాసంఘ్ అధ్యక్షుడు బాబురామ్ మూడ్



**డిచ్ పల్లి ప్రజాజ్యోతి మే 6** తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ అల్ ఇండియా బంజారా సేవాసంఘ్ నిజామాబాద్ శాఖ అధ్యక్షుడు బాబురామ్ మూడ్, నడపల్లి తాండ వాసులు వైస్ ఛాన్సలర్ నీ భూమి కోల్పోయిన వారి గురించి కలవడం జరిగింది. భూమి కోల్పోయిన వారికి ఉద్యోగ అవకాశం కల్పించాలని ఆడిగినము ప్రభుత్వం ద్వారా ఏ ఉద్యోగం వచ్చిన మొదటి అవకాశం తాండవాసులకు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అందుకు వైస్ ఛాన్సలర్ సానుకుంలంగా స్పందించారు. వైస్ ఛాన్సలర్ కి నడపల్లి తాండ వాసుల తరపున ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజా పాలనలో ప్రగతి ప్రాణాలిక రైతు వారము వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ...



**ప్రజా జ్యోతి బోధన్మే మే. 6.** బోధన్ పట్టణంలో ప్రజాపాలన కార్యక్రము లొ రైతులకు సన్మాన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన శీల శంకర్ వైస్ చైర్మన్ వసంత్ బోధన్ వ్యవసాయ శాఖ సంఘ. అధ్యక్షుడు. ఉది మీరి లక్ష్మణ్ సాలూరు మాజీ జడ్పిటిసి శారద శంకర్ అల్లే సాయన్న వ్యవసాయ రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు

## వన్నెల్-ఖలో ఇమ్యూనైజేషన్ కేంద్రం తనిఖీ.



**(ప్రజాజ్యోతి నందిపేట్ )** నందిపేట్ మండలం వన్నెల్-ఖ సబ్ సెంటర్‌లో నిర్వహిస్తున్న ఇమ్యూనైజేషన్ కార్యక్రమాన్ని జిల్లా వైద్య అధికారి రాజశ్రీ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిజిస్టర్, డ్యూ అండ్ డన్ జాబితా, కండిషన్డ్ ఐస్ ప్యాక్స్, ాూజుఖీ× కిట్‌ను పరిశీలించారు. నెలలో నమోదైన జుణణలు, హై రిస్క్ గర్భిణీలు (ూచీజలు) మరియు ఇతర రికార్డులను సమీక్షించారు. ప్రజలకు వడదెబ్బ నివారణపై అవగాహన కల్పించాలని సిబ్బందికి ఆదేశించారు

## ముప్కాల్ శుక్రవారం దేవి ఆలయంలో గజస్తంభ ప్రతిష్ఠ, అన్నదానం



**ముప్కాల్ ( ప్రజా జ్యోతి )** మే 6 ముప్కాల్ మండల కేంద్రంలోని లిశుక్రవారం దేవి ఆలయం మొదటి సంవత్సర వార్షికోత్సవవం భక్తిశ్రద్ధల మధ్య ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా: గజస్తంభ ప్రతిష్ఠ: శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, ఆలయ ప్రాంగణంలో గజస్తంభాన్ని ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అన్నప్రసాదం గజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవం అనంతరం భక్తులందరికీ భారీగా అన్నప్రసాద వితరణ చేపట్టారు.

ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంతో ముప్కాల్ మండలంలో భక్తి వాతావరణం నెలకొంది. గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

## మే 7న ఎస్సీ కార్పొరేషన్ లోన్ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ : ఎంపీడీవో కే మనోహర్ రెడ్డి



**సిరికొండ( ప్రజా జ్యోతి )మే 6** సిరికొండ మండలంలో ఎస్సీ కార్పొరేషన్ూజాూా పేజ్ -2 లోను దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మే 7 తేదీన గురువారం రోజున ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో 87 మందిఅభ్యర్థుల ఎంపిక ప్రక్రియ జరుగుతుందని ఎంపీడీవో కే మనోహర్ రెడ్డి తెలిపారు స్పెషల్ ఆఫీసర్లు ఎస్సీ కార్పొరేషన్ అధికారులు సంబంధిత బ్యాంక్ అధికారులు హాజరవుతారని తెలిపారు అభ్యర్థులు తప్పనిసరిగా హాజరుకావాలని అభ్యర్థులు తమ వెంట ఆధార్ కార్డు,పాన్ కార్డు, దరఖాస్తు ప్రతులను తీసుకొని రావాలని గైహాజరు అయిన పక్షంలో దరఖాస్తు పరిశీలనలో ఇబ్బందులు పడవచ్చని ఆయన తెలిపారు

## ప్రజా పాలనలో చురుకుగా పాల్గొన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి




**బాన్సువాడ, ఆర్ సి మే 6 (ప్రజా జ్యోతి)** ప్రజా పాలన -- ప్రగతి నివేదికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యాచరణలో భాగంగా బాన్సువాడ నియోజకవర్గ స్థాయి సమావేశం దేశాయ్‌పేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతుల అభివృద్ధి, సహకార వ్యవస్థ బలోపేతం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రైతులకు అవసరమైన సౌకర్యాలు అందించడంలో సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా సహకార అధికారి రామ్మోహన్, బాన్సువాడ వ్యవసాయ ఏడీఏ అరుణ, మార్కెటింగ్ అధికారులు, వివిధ బ్యాంకుల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశంలో రైతుల సమస్యలు, సూచనలు వినిపించగా, వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

## బక్రీద్ సందర్భంగా కిందల్వాయి టోల్ ప్లాజా వద్ద కట్టుదిట్టమైన తనిఖీలు. అక్రమ పశు రవాణాపై కఠిన చర్యలు నిజామాబాద్ ఏసిపి



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) మే. 6** ఇందల్వాయి మండల కేంద్రంలోని టోల్ ప్లాజా వద్ద రాబోయే బక్రీద్ పండుగను దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేసిన ప్రత్యేక పోస్టులను నిజామాబాద్ ఏసిపి నేడు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన భద్రత ఏర్పాట్లను సమీక్షించి పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ఏసిపి మాట్లాడుతూ అక్రమ పశువులను రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చట్టానికి విరుద్ధంగా పశువులను తరలిస్తే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పశువులను రవాణా చేసే వ్యక్తులు తప్పనిసరిగా సరైన పత్రాలు వెంట తీసుకురావాలని పాత్రలు లేకుండా రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు చెక్పోస్టుల వద్ద పోలీసు అప్రమత్తంగా ఉండాలని వాహనాలను క్రమంగా తనిఖీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిచ్పల్లి సీఐ వినోద్ ఎస్సై సందీప్ సిబ్బంది పాల్గొన్నారు

## గోశాలకు పశువుల గ్రాసన్ని పంపిణి చేసిన వార్డు మెంబర్.



**రెంజల్, మే 06(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామానికి చెందిన వార్డ్ మెంబర్ దెబ్బడ రాజు బోధన్ గోశాలకు 70కట్టల పశువుల గ్రాసన్ని పంపిణి చేశారు. ఈ సందర్భంగా గోశాల చైర్మన్ నేపాల్ సింగ్ రాజపాత్ మాట్లాడుతూ ఇటీవల గోశాలలోని పశుగ్రాసం కాలిపోవడంతో విషయం తెలుసుకున్న సాటాపూర్ గ్రామ వార్డు మెంబర్ దెబ్బడ రాజు 70కట్టల పశుగ్రాసన్ని గోశాలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయనకు గోషాల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇంకా ఎవరైనా పశు గ్రాసాన్ని గోశాలకు పంపిణీ చేయవలసిందిగా అయన కోరారు. ఈ కార్యక్రమం లో సంతోష్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి మృతి

ఎస్ఐ పి.రాజశేఖర్



**రామారెడ్డి మే 06(ప్రజా జ్యోతి)రామారెడ్డి** మండలంగిద్ద గ్రామానికి చెందిన ఊట్ల ప్రసాద్ తండ్రి లింగయ్య,(35)ఎస్సీ మాల,వ్యవసాయం, గత రెండు మూడు సంవత్సరాల నుండి వెన్ను నొప్పి మరియు ఇతర అనారోగ్య కారణాలతో బాధపడుతూ తేదీ ఈనెల 05 న రాత్రి పది గంటలకు అతని భార్య ఊట్ల స్రవంతికి చర్చిలో పడుకుంటాను అని చెప్పి వెళ్లి రాత్రి 11:30 గంటలకు వారి కుటుంబానికి సంబంధించిన వాట్స్అప్ గ్రూప్లో చనిపోతున్నానని మెసేజ్ చేసినాడు ఇట్టి సందేశం చూసి వారి అతని అన్నదమ్ములు రమేష్,బాలరాజు ఇతర బంధువులు వచ్చి చూసేసరికి ప్రసాద్ అతని పొలంలోని టేకు చెట్టుకు తాడుతో ఉరి వేసుకొని చనిపోయి ఉన్నాడు,ఇట్టి విషయంపై అతని భార్య ఓట్ల స్రవంతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని స్థానిక ఎస్సై పి. రాజశేఖర్ తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా





**రామారెడ్డి మే 06 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండల కేంద్రంలోని మోషన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ పథకం ద్వారా చేపట్టిన ఇళ్లను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా, ఎంపీఓ తిరుపతిరెడ్డి, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, లబ్ధిదారులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## సన్ రైస్ కియా షోరూంలో సమ్మర్ సర్వీస్ క్యాంప్ ప్రారంభించిన ఐసిఐసిఐ బ్యాంక్ మేనేజర్ శ్వేత



**డిచ్ పల్లి ప్రజాజ్యోతి మే 6** డిచ్ పల్లి మండలం బర్దిపూర్ శివారులో గల సన్ రైస్ కియా షోరూమ్ సర్వీసెస్ నందు సమ్మర్ క్యాంప్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిఐసిఐ బ్రాంచ్ మేనేజర్ శ్వేత రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేసి సమ్మర్ క్యాంపు ను లాంఛనంగా ప్రారంభించారు. అదేవిధంగా కియా వాహనదారులకు, సేల్స్ సర్వీస్ సిబ్బందికి ఉచిత మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు.ఈ సందర్భంగా కియా సర్వీసెస్ జిఎం సంజయ్ మాట్లాడుతూ కియా కస్టమర్లకు ఆరవ తేదీ నుంచి 12 తేదీ వరకు వాహనాల ఉచిత హెల్త్ చెకప్ నిర్వహించబడుతుందని, ఏసి పార్ట్లలపై ఐదు శాతం రాయితీ, లేబర్ సర్వీస్ లపై 10% రాయితీ, ఏసీ కేర్ సర్వీస్ లపై 20% రాయితీ, కియా జన్యోన్ ఎక్స్ సిరీస్ పై ఐదు శాతం రాయితీ, రోడ్ సైడ్ అసిస్టెంట్ ప్లాన్ పై 10% రాయితీ, కాంప్లిమెంటరీ టాప్ వాష్, ఉచిత 20 పాయింట్ల చెకప్, మరియు అవగాహన సదస్సు నిర్వహించబడుతుందని జిఎం సంజయ్ తెలిపారు. ఇట్టి అవకాశాన్ని కియా వాహన వినియోగదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కియా షోరూం చైర్మన్ సురేందర్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ రవి కిరణ్, సేల్స్ జిఎం సతీష్, సర్వీస్ జిఎం సంజయ్ మరియు కియా సేల్స్ సర్వీస్ సిబ్బంది పాల్గొన్నారు.కియా సర్వీస్ బుకింగ్ కొరకు కియా యాప్ ద్వారా గానీ క్రింది నంబర్ లను సంప్రదించగలరు.7995939993,7995949996

## కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరికలు

ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లోకి యానంపల్లి సర్పంచ్

సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులు,పలువురు గ్రామస్తుల చేరిక

బీజేపీ పార్టీని వీడి కాంగ్రెస్ గూటికి





**నిజామాబాదు రూలర్( ప్రజా జ్యోతి )**మే 6 రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ లో చేరికలు జరుగుతున్నాయని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పేర్కొన్నారు. డిచ్ పల్లి మండలం యానం పల్లి గ్రామ సర్పంచ్ తోట భాస్కర్ , వార్డు సభ్యులు మహేష్, గోవర్ధన్ గౌడ్ లతో పాటు పలువురు గ్రామస్తులు బీజేపీ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమంలో ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి సదరు సర్పంచ్ కు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యానం పల్లి గ్రామానికి తనకు ఎనలేని అనుబంధం ఉందన్నారు. గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. గ్రామానికి రోడ్డు సౌకర్యం గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా .. అందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రోడ్డు సౌకర్యం కల్పిస్తామన్నారు. అటు బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డిచ్ పల్లి మండల అధ్యక్షులు అమృతాపూర్ గంగాధర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి పొలసాని శ్రీనివాస్, రాంచందర్ గౌడ్, సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు వాసు, ఆయా గ్రామాల సర్పంచులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన సొసైటీ చైర్మన్లు, పాలకవర్గ సభ్యులు.






**రెంజల్, మే 06(ప్రజాజ్యోతి ):రెంజల్**, మండల కేంద్రం లోని రెంజల్, నీలా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ చైర్మన్లుగా మోహినూద్దీన్, ఇమ్రాన్ బేగ్ లు బాధ్యతలు చేపట్టారు.ప్రభుత్వం సొసైటి చైర్మన్లను రద్దు చేయగా కోర్టు తీర్పుతో మళ్ళీ తిరిగి బాధ్యతలు చేపట్టడం జరిగిందని వారు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ యోగేష్,సొసైటీ పాలకవర్గ సభ్యులు, కార్యదర్శులు ఇంద్రాసేన్, రాందాస్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మరకత ఆత్మలింగేశ్వర స్వామి దివ్య ప్రతిష్ఠ మహోత్సవానికి ఆహ్వానం అందజేత



**నాగిరెడ్డిపేట్,మే6(ప్రజాజ్యోతి):** తెలంగాణ శాసనసభలో అసిస్టెంట్ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న బేతి వీరారెడ్డిను కామారెడ్డి జిల్లా ఆత్మకూరు గ్రామంలో శ్రీ మరకత ఆత్మలింగేశ్వర స్వామి దివ్య ప్రతిష్ట మహోత్సవాలు ఈ నెల 13 నుంచి 15 వరకు కొనసాగే బ్రహుత్తర కార్యక్రమానికి హాజరు కావాలని మాజీ జడ్పీటీసీ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి ఈ ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## రైతులకు అందుబాటులో శాస్త్రవేత్తలు

శాస్త్రవేత్త షహనా

ఏవో భాను శ్రీ




రామారెడ్డి మే 06 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండలం పోసానిపేట్ రైతువేదికలో బుధవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు వరిలో మెరుగైన రకాలు, వరి కొయ్యలను కాల్చడం వలన జరిగే నష్టాలు, పంట మార్పిడి,పచ్చిరొట్ట ఎరువులు వాడకం, వ్యవసాయ యాంత్రికరణ ,రసాయనిక ఎరువులను తగ్గించి సేంద్రియ ఎరువులను ఎలా వాడాలి వంటి విషయాలను వివరించడం జరిగింది. ఇందులో రుద్రూర్ పరిశోధన స్థానం శాస్త్రవేత్త షహనా , వ్యవసాయ అధికారిని భాను శ్రీ , వ్యవసాయ విస్తరణ అధికారి రాణి, పోసానిపేట్ సర్పంచ్ సుద్దాల లింగం, మోసంపూర్ సర్పంచ్ సంతోష్ రెడ్డి , వి డి సి కమిటీ చైర్మన్, రైతులు పాల్గొన్నారు.

## కోటల పల్లి గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు సర్పంచ్ ఆకుల శ్యాం కుమార్

ప్రజల దాహార్తి తీర్చేందుకు ముందుకొచ్చిన గ్రామపంచాయతీ



**కామారెడ్డి రూరల్, మే 6 (ప్రజాజ్యోతి)**: ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని కామారెడ్డి మండలం కోటల పల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ ఆకుల శ్యామ్ కుమార్ చలివేంద్రాన్ని ప్రారంభించి ప్రజలకు అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో గ్రామ ప్రజలు, ప్రయాణికులు చల్లని తాగునీరు పొందేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం గ్రామపంచాయతీ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఉపసర్పంచ్, గ్రామపంచాయతీ సెక్రటరీ, గ్రామ పెద్దలు, యువకులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఎండాకాలంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం గ్రామపంచాయతీ మంచి చర్య అని అభినందించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో సర్పంచ్ చొరవ అభినందనీయమని పేర్కొన్నారు

## వరి కొనుగోలు చేయాలని రైతుల ధర్నా

తక్షణమే వరి కొనుగోలు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్.

నల్ల జెండాలు పట్టుకుని రోడ్డు పై బైఠాయింపు.

ర్యాలీగా వెళ్లి తహసిల్దార్ కు వినతిపత్రం.



**ప్రజాజ్యోతి, ఏర్గట్ల:**
ఏర్గట్ల మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద పార్టీలకు అతీతంగా రైతులు ధర్నా,రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వం వరి కొనుగోలు లో నిర్లక్ష్యం వహించడం వల్ల కుప్పలు, తెప్పలుగా వరి ధాన్యం కల్లాలపై నిలువ ఉందని తక్షణమే ప్రభుత్వం స్పందించి వరి కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. చేతికొచ్చిన పంట కొనుగోలు లేక గత కొన్ని రోజులుగా కల్లాలలో, రోడ్ల పైన నిల్వ ఉందని వాతావరణంలో మార్పుల వల్ల అకాల వర్షాలు పడితే ఆరుగాలం శ్రమించి పండించిన పంట నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని వారు ఆక్రోషం వ్యక్తం చేశారు. నిలువ ఉన్న వరి ధాన్యంవలన తేమ శాతం లో మార్పు వల్ల తూకంలో నష్టం జరిగే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అన్నదాతని ఆదుకోవాలని దేశానికి అన్నం పెట్టే రైతుని కన్నీళ్లు పెట్టించొద్దని నల్ల జెండాలు చేతబూని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూరోడ్డుపై బైఠాయించారు. తదనంతరం ర్యాలీగా వెళ్లి మండల తహసిల్దార్ కు వినతిపత్ర సమర్పించారు. ప్రభుత్వం దిగివచ్చిపండించిన ప్రతి గింజ కొనుగోలు చేయాలని మూడు నాలుగు రోజులలో నిలువ ఉన్న ధాన్యం కొనుగోలు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రైతులు పాల్గొన్నారు.

# దొంగలను పట్టుకున్న ఇందల్వాయి సీఐ వినోద్ ఎస్ఐ సందీప్

**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) మే. 6** ఇందల్వాయి మండల కేంద్రంలోని గంగారం తండా గ్రామపంచాయతీ పరిధిలో 22.4.2026 నాడు జరిగిన నిందితులను పట్టుకున్న ఇందల్వాయి. పోలీసులు చేదించిన ముగ్గురు నియమితులను అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకెళ్తే నిందితులు ఇద్దరు నిజాంబాద్ పట్టణంలోని మూడో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉంటూ లేబర్ పనులు చేసుకుంటూ ఉంటారు ప్రధాన నిందితుడు బొమ్మెర్ల సోమేష్ గతంలో అనేక దొంగతనం కేసుల్లో నిందితుడిగా ఉండే జైలుకు కూడా వెళ్లి వచ్చినట్లు ఎస్సై తెలిపారు 21.22.04.2026 అర్ధరాత్రి సమయంలో నసీం సుల్తానా ఇంట్లో ఎవరు లేని అవకాశాన్ని గమనించిన నిధులు ఇంటి తాళం పగలగొట్టి లోనికి ప్రవేశించారు. అనంతరం బీరువాలో ఉన్న బంగారు వెండి ఆభరణాలు 20వేల నగదు దొంగిలించి అక్కడినుండి పరారయ్యారు. దొంగతనం చేసిన బంగారు వెండి వస్తువులను నిందితులు నిజాంబాద్ కు చెందిన కన్నపురం నరేందర్ వద్ద అమ్మి సొమ్ము చేసుకున్నారు కేసు దర్యాప్తులో భాగంగా ప్రధాన నిందితుడు బొమ్మర్ల సోమేశ్ ను అరెస్టు చేసిన అనంతరం దొంగ సొత్తును కొనుగోలు చేసిన కన్నెపురం నరేందర్ ను కూడా పోలీసులు అదుపులోకి



తీసుకున్నారు. వారి వద్ద నుండి దొంగిలించిన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. నిజాంబాద్ పోలీస్ కమిషనర్ కి సాయి చైతన్య ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు ఏసిపి నిజామాబాద్ డి ప్రకాష్ పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి 06.05.2026 నాడు ఇందల్వాయి మండల పరిధిలోని గన్నారం గ్రామ సమీపంలో. వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానం వచ్చిన నిందితులను పట్టుకోవడం జరిగింది. ఏ1 బొమ్మెర్ల సోమేష్ తండ్రి శ్రీనివాస్ 31 కులం పద్మశాలి లేబర్ నివాసం హౌస్ నెంబర్ 6-16-208 అంబేద్కర్ కాలనీ సుభాష్ నగర్ నిజాంబాద్ ఎటుగా పొట్టేలు శైలేష్ తండ్రి రాజు వయసు 31 కులం ఆరే మరాఠా మాదిగ వృత్తి లేబర్ నివాసం హౌస్ నెంబర్ 6-17-252 అంబేద్కర్ కాలనీ సుభాష్ నగర్ నిజాంబాద్. ఏ3 గా కన్నాపురం నరేందర్ తండ్రి బ్రహ్మయ్య వయసు 42 కులం అవుసుల వృత్తి నివాసం కసాఫ్ గల్లి నిజాంబాద్ వన్ టౌన్. నిందితుల వద్ద నుండి స్వాధీనం చేసుకున్న ఆస్తి. బంగారు బుట్ట కమ్మలు మాటీలు 12 మాసాలు. అంక ఉంగరం ఐదు మాసాలు. బంగారు కమ్మలు-21/2. మాసాలు చేతి ఉంగరం 1/2. బంగారు లాకెట్ పూసల దండ1/2 మాసం చేతి ఉంగరం - మూడు మాసాలు. 13 తులాల పట్టగొలుసులు డియో. మోటార్ సైకిల్. టీజీ -16-ఈ-3947. పానాసోనిక్ టీవీ. హానర్ మొబైల్ ఫోన్ రెడ్మి మొబైల్ ఫోన్ నగదు 8500 వీరి వద్ద నుండి స్వాధీనం చేసుకున్న సొమ్ము అనంతరం వీరిని రిమాండ్ పంపినట్లు సిఐ తెలిపారు

# మంజీరా నదిని కాపాడాలి అక్రమ ఇసుక తవ్వకాలపై కారేగావ్ గ్రామస్తులు ఆగ్రహం

లారీలను అడ్డుకొని నిరసన.... ఎమ్మార్వో కు ఫిర్యాదు చేసిన ఫలితం లేకపోయింది అని ఆరోపణ.

ఫోటో రైట్ అప్, మూడు చిత్రాలు





**కోటగిరి, ప్రజా జ్యోతి** , మె 6 నిజాంబాద్ జిల్లా పొతంగల్ మండలం కారేగావ్ గ్రామంలో బుధవారం గ్రామస్తులు, రైతులు కలిసి భారీ ఆందోళనకు దిగారు. మంజీర నదిలో జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఇసుక లారీలను అడ్డుకొని నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి సునీల్ తో పాటు స్థానికులు మాట్లాడుతూ, కొందరు అక్రమార్కులు యంత్రాల సహాయంతో నరిలోతుగా ఇసుకను తవ్వుతున్నారని ఆరోపించారు. దీనివల్ల భూగర్భ జలాలు తీవ్రంగా తగ్గిపోతున్నాయని, రాబోయే రోజుల్లో తాగునీటి సమస్య తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికీ పలుమార్లు అధికారులకు, స్థానిక ఎమ్మార్వో కు ఫిర్యాదు చేసినప్పటికీ సరైన చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఫిర్యాదు చేయడంతో ఎవరో అధికారులు అక్కడికి వచ్చారని, తూతూ మంత్రంగా చూసి వెళ్లిపోయారని, ఎటువంటి కఠిన చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఇదే పరిస్థితి కొనసాగితే మంజీరా నది ఎడారిగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మరోవైపు, మంజీరా పరిసరాల్లో ఉన్న ఎత్తిపోతల పథకాలు, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల భవిష్యత్తులపై కూడా సందేహాలు వ్యక్తం చేశారు. యంత్రాల సహాయంతో ఇసుక తవ్వకాలు జరిపితే పక్కనున్న బోర్లు ఎండిపోతాయని మండిపడ్డారు. జెసిబి యంత్రాలతో ఇసుక తవ్వకాలు జరపడానికి ఎవరు అనుమతి ఇచ్చారని ప్రశ్నించిన గ్రామస్తులు, వెంటనే ఈ అక్రమ కార్యకలాపాలను అరికట్టాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని గ్రామస్తులు హెచ్చరించారు.

# ఇస్రోజీవాడిలో భక్తి ప్రవాహం

ఆధ్యాత్మిక మహోత్సవాలకు శ్రీకారం

శ్రీ రేణుకా ఎల్లమ్మ -- జమదగ్ని కళ్యాణ మహోత్సవాల 20వ వార్షికోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభం

జోగు ఎత్తిన మహిళలు.. పోతరాజుల విన్యాసాలు.. డప్పుల మోతతో మారుమోగిన గ్రామం

గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో

మే 10 నుంచి 13 వరకు నాలుగు రోజులపాటు విశేష పూజలు, కళ్యాణోత్సవం,

అన్నదానాలు, సాంస్కృతిక కార్యక్రమాలు



**కామారెడ్డి రూరల్, మే 6 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి మండలంలోని ఇస్రోజీవాడి గ్రామం మంగళవారం భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. గ్రామ దేవతగా ఆరాధింపబడుతున్న శ్రీ రేణుకా ఎల్లమ్మ -- జమదగ్ని స్వామి కళ్యాణ మహోత్సవాల 20వ వార్షికోత్సవాలు ఘనంగా ప్రారంభమవడంతో గ్రామమంతా ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. రెండో రోజు నిర్వహించిన జోగు ఎత్తే కార్యక్రమం భక్తిశ్రద్ధల నడుమ అత్యంత వైభవంగా సాగి గ్రామ ప్రజల్లో ఉత్సాహాన్ని నింపింది. ఉదయం నుంచే మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో అలంకరించుకుని పసుపు, కుంకుమ, పూలతో జోగులను అలంకరించి అమ్మవారికి సమర్పించారు. అనంతరం గ్రామ ప్రధాన వీధుల గుండా జోగును ఘన ఊరేగింపుగా తీసుకెళ్లారు. పోతరాజుల ఉత్సాహభరిత విన్యాసాలు, డప్పుల మోత, మంగళ వాయిద్యాలు, భక్తుల జైజయధ్వానాలు గ్రామాన్ని పండుగ వాతావరణంలో ముంచెత్తాయి. ప్రతి ఇంటి ముందు మహిళలు హారతులు ఇచ్చి అమ్మవారిని ఆహ్వానించగా గ్రామ వీధులన్నీ పూలతో, రంగవల్లులతో అలంకరించబడ్డాయి. జోగు ఊరేగింపులో పాల్గొన్న భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకొని కుటుంబ సౌఖ్యం, పిల్లల విద్యాభివృద్ధి, పంటల సమృద్ధి, గ్రామాభివృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. యువత, మహిళలు, చిన్నారులు భక్తి నృత్యాలతో కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆలయ కమిటీ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మే 10 నుంచి 13 వరకు జరిగే నాలుగు రోజుల మహోత్సవాల్లో ప్రతిరోజు సుప్రభాత సేవలు, ప్రత్యేక అభిషేకాలు, హోమాలు, వ్రతాలు, పల్లకి సేవ, సాంప్రదాయ కళారూపాల ప్రదర్శనలు, హరికథలు, భక్తి సంగీత కార్యక్రమాలు, అన్నదానాలు నిర్వహించబడనున్నాయి. ముఖ్యంగా కళ్యాణోత్సవం వేలాది మంది భక్తుల సమక్షంలో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ మాట్లాడుతూ, "ఇస్రోజీవాడి గ్రామ ప్రజల ఐక్యత, అమ్మవారిపై ఉన్న అపార భక్తి వల్లే ఈ మహోత్సవాలు సంవత్సరానికొకసారి మరింత ఘనంగా నిర్వహించగలుగుతున్నాం. 20వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా అన్ని వర్గాల ప్రజలు కలిసి మహోత్సవాలను చారిత్రాత్మకంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నారు" అని తెలిపారు. ఉప సర్పంచ్ సిద్ధం స్వామి మాట్లాడుతూ, "అమ్మవారి మహోత్సవాలు గ్రామ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక. యువతలో ఆధ్యాత్మికత, పెద్దల పట్ల గౌరవం, సంప్రదాయాల పరిరక్షణకు ఇటువంటి ఉత్సవాలు ప్రేరణగా నిలుస్తాయి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయ కమిటీ అధ్యక్షుడు కంచర్ల లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు కడరీ రాజమల్లు, క్యాషియర్ కానుకంటి సాయిలు, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు మొగుళ్ళ సాయగౌడ్, రామాగౌడ్, పోతరాజు బృందాలు, గ్రామ పాలకవర్గ సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువజన సంఘాలు, గ్రామ పెద్దలు, భక్తులు, గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.
గ్రామ ప్రజలు మాట్లాడుతూ శ్రీ రేణుకా ఎల్లమ్మ మహోత్సవాలు కేవలం ఆధ్యాత్మిక వేడుకలు మాత్రమే కాకుండా గ్రామ ఐక్యత, సాంప్రదాయ పరిరక్షణ, సామాజిక సమగ్రతకు ప్రతీకగా నిలుస్తున్నాయని, ఇలాంటి మహోత్సవాలు యువతక సంస్కృతి భక్తి విలువలను చేరవేస్తాయని పేర్కొన్నారూ

## లింగయ్యపల్లి గ్రామంలో ఘనంగా చలివేంద్రం ప్రారంభం

ఎండాకాల వేడిమిని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు తాగునీటి సౌకర్యం

సర్పంచ్ రాజయ్య




**కామారెడ్డి రూరల్, మే 6 (ప్రజాజ్యోతి):** ప్రస్తుత ఎండాకాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని గ్రామ ప్రజలు, బాటసారుల దాహార్తిని తీర్చేందుకు కామారెడ్డి మండలం లింగయ్యపల్లి గ్రామంలో చలివేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ రాజయ్య చేతుల మీదుగా ప్రారంభమైన ఈ చలివేంద్రం ద్వారా గ్రామ ప్రజలకు చల్లని తాగునీరు అందుబాటులోకి వచ్చింది. ఈ సందర్భంగా సర్పంచ్ రాజయ్య మాట్లాడుతూ వేసవి తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజల సంక్షేమమే తమ ప్రధాన ధ్యేయమని, గ్రామాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పంచాయతీ సెక్రటరీ నవనీత, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చలివేంద్రం ఏర్పాటు పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్ రాజయ్యకు మరియు గ్రామపంచాయతీ పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన అధ్యక్షులు అనవసర రాజకీయ వివాదాలకు దూరంగా ఉండాలి

-ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు



**నాగిరెడ్డిపేట్(ఎల్లారెడ్డి),మే6(ప్రజాజ్యోతి);** ఎల్లారెడ్డి నియోజకవర్గంలో నూతనంగా నియమితులైన 7 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనవసర రాజకీయ వివాదాలకు దూరంగా ఉండాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. బుధవారం ఎల్లారెడ్డిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలాలు, గ్రామాల్లో ప్రజలకు ఎదురయ్యే సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించే దిశగా పనిచేయాలని సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయంతో ముందుకు సాగుతూ.. అందరినీ కలుపుకొని పనిచేయాలని ఆయన సూచించారు. మండల అధ్యక్షులు గ్రామాలలో పర్యటిస్తూ పార్టీని పునర్ వ్యవస్థీకరించాలని సూచించారు. కేడర్‌ను సమర్థంగా కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలి కేడర్‌ను సమర్థంగా కలుపుకొని పార్టీని గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామాల్లో పార్టీ యాక్టివిటీ పెంచాలని, ప్రజల్లో నిరంతరం కనిపించే నాయకత్వమే నిలదొక్కుకుంటుందని పేర్కొంటూ మాటల్లో జాగ్రత్త, ప్రవర్తనలో పరిపక్వత అవసరమని సూచించారు. వివాదాస్పద సమావేశాలు, అనవసర రాజకీయ వివాదాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. ప్రతి సమస్యను ప్రశాంతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో పరిష్కరించే దిశగా కృషి చేయాలని సూచించారు. ప్రతిపక్షాల ప్రచారాన్ని గ్రామ స్థాయిలోనే సమర్థంగా ఎదుర్కోవాలని, కొత్త నాయకులను గుర్తించి పార్టీలోకి తీసుకురావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అనంతరం మండల అధ్యక్షులకు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబం స్వీయ గణన తప్పనిసరి-తహసీల్దార్ రేణుక చౌహాన్

అవగాహన రథం ప్రారంభంతో ప్రచారం వేగవంతం



**గాంధారి, మే 06 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని ప్రతి కుటుంబం బాధ్యతగా స్వీయ గణన ప్రక్రియను పూర్తి చేయాలని తహసీల్దార్ రేణుక సూచించారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. స్వీయ గణనపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన అవగాహన వాహనాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం మండలంలోని ప్రతి కుటుంబం తమ పూర్తి వివరాలను నమోదు చేసుకోవడం అత్యవసరమని తెలిపారు. మండలంలోని గ్రామాల్లో వాహన ప్రచారం ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ కుటుంబ వివరాలను నమోదు చేయాలని ఆమె పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బందికి సహకరించి, నిర్ణీత గడువులోగా స్వీయ గణన ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన సర్పంచ్



**సదాశివనగర్, మే 06(ప్రజాజ్యోతి)**ఎసదాశివనగర్ మండలం అమర్లబండ గ్రామంలో గ్రామపంచాయతీ సమీపంలో పంచాయతీ పాలకవర్గం సభ్యులతో గ్రామ సర్పంచ్ బాలరాజ్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. గ్రామపంచాయతీకి వివిధ పనులపై వచ్చే ప్రజలకు నీటి దాహాన్ని తీర్చేందుకు చలివేంద్ర ప్రారంభించినట్లు సర్పంచ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాలకవర్గం సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గుర్జాల్ తాండా హనుమాన్ ఆలయానికి ఎమ్మెల్యే మదన్ మోహన్ సహకారంతో రూ.10 లక్షల నిధులు మంజూరు



గాంధారి, మే 06 (ప్రజాజ్యోతి)గాంధారి మండలం పరిధిలోని గుర్జాల్ తాండాలో నిర్మాణంలో ఉన్న శ్రీ హనుమాన్ దేవాలయానికి ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందింది. దేవాదాయ శాఖ కమిషనర్ మంజూరు చేసిన రూ.10 లక్షల చెక్కును బుధవారం ఆలయ కమిటీ చైర్మన్ బస్సీ దశరథ్ నాయక్‌కు అధికారులు అందజేశారు. గ్రామంలో ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు కావడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఆలయ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు ఈ నిధులు ఉపయోగపడతాయని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో ఆలయాన్ని త్వరితగతిన నిర్మించి భక్తులకు అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో సొసైటీ వైస్ చైర్మన్ ఉ ఉప సర్పంచ్ బస్సీ ఉదల్ సింగ్, కాంట్రాక్టర్ బిచ్చం, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సదాశివనగర్ మండల కేంద్రంలో విద్యా ప్రభంజనం

**ఉత్తీర్ణతతో చరిత్ర సృష్టించిన సదాశివనగర్ జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల విద్యార్థులు**





**సదాశివనగర్, మే 06 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల విద్యార్థులు ఈ ఏడాది పదోతరగతి వార్షిక పరీక్ష ఫలితాలలో 2025-26 సంవత్సర అద్భుత విజయాన్ని నమోదు చేసి ఉత్తీర్ణత సాధిస్తూ మండలకేంద్రంలో ప్రభుత్వ పాఠశాలగా నిలిచి విద్యా రంగంలో చరిత్ర సృష్టించింది. గ్రామీణ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా క్రమశిక్షణ, పట్టుదల, ఉపాధ్యాయుల అంకితభావంతో అత్యున్నత ఫలితాలు సాధించగలరని ఈ ఫలితాలు మరోసారి నిరూపించాయి. పరీక్షలకు హాజరైన ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించడం మాత్రమే కాకుండా, అధిక మార్కులతో రాణించి పాఠశాలకు విశేష కీర్తి తీసుకొచ్చారు. ఈ విజయంతో సదాశివనగర్ గ్రామం మొత్తం ఆనందోత్సాహాల్లో మునిగిపోయింది. ఈ ఫలితాలలో వడ్ల సాత్విక. 600 మార్కులకు గాను 574 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచిందిజి. అదేవిధంగా భావన. మరియు రాజేశ్వరి. విద్యార్థులు ప్రతి ఒక్కరు 563 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు. మా పాఠశాలలో మొత్తం 17 మంది విద్యార్థులు 500 కు పైగా మార్కులు సాధించడం ఎంతో గౌరవించదగిన విషయం అని సర్పంచ్ శిరీష-రవి పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మార్కులు సాధించడం విశేషంగా నిలిచింది అన్నారు. విద్యార్థులు అధిక మార్కులు సాధించడానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ సిబ్బంది కృషి విద్యార్థుల పట్టుదల తల్లిదండ్రుల సహకారం ప్రధాన కారణమని పేర్కొన్నారు. అత్యధికంగా మార్కులు సాధించిన విద్యార్థులు ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న ప్రతివవంతుల విద్యార్థులు అనుమాన కార్యక్రమంలో వడ్ల సాత్విక భావన రాజేశ్వరి ఈ విద్యార్థులు మే 19 హైదరాబాదులోని రవీంద్ర భారతి లో నిర్వహించే సన్మాన కార్యక్రమంలో సన్మానం పొందనున్నారు ఈ సందర్భంగా పాఠశాల యజమాన్యం మరియు సిబ్బంది విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ ఆనందోత్సవం సంబరం మండల కేంద్రంలో అందర్నీ సంబరపరిచింది. ఈ సంబరం ప్రజాజ్యోతి విలేకరితో సర్పంచ్ వంకాయల శిరీష-రవి తెలియజేశారు.

# పారదర్శక విధానంలో పోలీసు సిబ్బంది బదిలీలు

**బాధ్యతాయుత విధులకు దిశానిర్దేశం**

**కౌన్సిలింగ్ పద్దతిలో 146 మంది పోలీసు సిబ్బంది బదిలీలు**

**జిల్లా ఎస్పి యం రాజేష్ చంద్ర**




**కామారెడ్డి ప్రతినిధి మే 06. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి, తేది 05-05-2026 నాడు కామారెడ్డి జిల్లా లోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ సబ్ డివిజన్ల పరిధిలో పని చేస్తున్న సివిల్ కానిస్టేబుల్స్, హెడ్ కానిస్టేబుల్స్ మరియు అసిస్టెంట్ సబ్ఇన్స్పెక్టర్ల (ఏఎస్సైలు) బదిలీల ప్రక్రియను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, పూర్తిగా పారదర్శక పద్ధతిలో నిర్వహించడం జరిగింది. ఈ బదిలీల ప్రక్రియ ద్వారా మొత్తం 146 మందిని బదిలీ చేయడం జరిగినది వారిలో 08 మంది ఏఎస్సైలు, 18 హెడ్ కానిస్టేబుళ్లు, 111 మంది కానిస్టేబుళ్లు, పోలీస్ విభాగంలోని ఎం.టి సెక్షన్ సంబంధించిన 9 మంది సిబ్బందికి స్థానచలనం కల్పించడం జరిగింది. ఈ బదిలీలను అడ్మినిస్ట్రేషన్ గ్రౌండ్స్ పై, పూర్తిగా పారదర్శకంగా కౌన్సిలింగ్ పద్ధతిలో చేపట్టారు. ఐదు సంవత్సరాల సర్వీస్ పూర్తిచేసిన కానిస్టేబుల్స్, నాలుగు సంవత్సరాల సర్వీస్ పూర్తిచేసిన హెడ్ కానిస్టేబుల్స్, మూడు సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన ఏఎస్సైలతో మరియు హెడ్ కానిస్టేబుల్, ఏఎస్సై పదొన్నతి పొందిన వారితో జిల్లా ఎస్పి వివరంగా మాట్లాడి వారు ప్రాదన్యత తెలుసుకొని విల్లింగ్ స్టేషన్లు, స్పౌస్, సీనియారిటీ, ఆరోగ్య పరిస్థితులు మరియు సర్వీస్ రికార్డును పరిగణలోకి తీసుకొని కౌన్సిలింగ్ ద్వారా బదిలీల ప్రక్రియ పూర్తి చేయడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర మాట్లాడుతూ పారదర్శక బదిలీలు బాధ్యతాయుత విధులకు పునాది అని, కానిస్టేబుల్స్, హెడ్ కానిస్టేబుల్స్ మరియు ఏఎస్సైలు తమ విధుల్లో క్రమశిక్షణ, నిబద్ధత, నిజాయితీతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రజలకు విశ్వాసాన్ని కలిగించేలా, నైపుణ్యాన్ని మెరుగుపరచుకుంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, ఇటువంటి సమగ్రమైన పని తీరుతోనే పోలీస్ శాఖపై ప్రజల్లో విశ్వాసం బలపడుతుందని తెలిపారు. పోలీస్ అధికారిగా నైతికత, నిబద్ధత అనేవి కీలకంగా ఉండాలని, ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు విధుల్లో నైపుణ్యం పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కె. నరసింహారెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మధుసూధన్, ఆర్ఐలు సంతోష్ కుమార్, నవీన్ కుమార్, కృష్ణ, తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లాలో పేకాట, చిత్తు బొత్తులపై పోలీసుల ఉక్కుపాదం

**రాఘవపూర్ శివారులో జూదం స్థావరంపై దాడి -- 9 మంది అరెస్ట్, నగదు స్వాధీనం**



**కామారెడ్డి ప్రతినిధి మే 06. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లాలో చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలో, బుధవారం సాయంత్రం కామారెడ్డి సి.సి.ఎస్ పోలీసు సిబ్బంది దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో రాఘవపూర్ గ్రామ శివారులో నిర్వహించిన ఆకస్మిక దాడిలో చిత్తు బొత్తు (జూదం) ఆడుతున్న ముఠాను అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడిలో మొత్తం 09 మందిని పోలీసులు అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి చిత్తు బొత్తు కాయిన్స్, రూ. 73,110/- నగదు, 02 మోటార్ సైకిళ్లు మరియు 06 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు దేవునిపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతోంది. జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాల వల్ల వ్యక్తులు తమ కష్టార్జిత సంపాదనను కోల్పోయి కుటుంబ సభ్యులు తల్లిదండ్రులు, భార్య, పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పోలీసులు పేర్కొన్నారు. ఇటువంటి ఘటనలను అరికట్టేందుకు జిల్లాలో ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, మాట్లాడుతూ, పేకాట, చిత్తు బొత్తు వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామని, ఇలాంటి చర్యల్లో పాల్గొనే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా, ప్రజలు చట్టాన్ని గౌరవించి సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని కోరారు. జిల్లాలో ఎవరైనా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే వెంటనే డయల్ 100 లేదా సంబంధిత పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని జిల్లా ఎస్పి తెలిపారు.

# పెళ్లి సంబరాలకు బయలుదేరిన కుటుంబానికి రోడ్డు ప్రమాదం

**కామారెడ్డి శివారులో కల్వర్టును ఢీకొట్టిన కారు**

**ఎనిమిది మందికి గాయాలు -- ముగ్గురు చిన్నారులు సహా**

**ఇద్దరి పరిస్థితి విషమం**

**పెళ్లి సంతోషం క్షణాల్లో విషాదంగా మారింది**



**కామారెడ్డి రూరల్, మే 6 (ప్రజాజ్యోతి):** పెళ్లి వేడుకకు ఆనందోత్సాహాలతో బయలుదేరిన ఒక కుటుంబం ప్రయాణం క్షణాల్లో విషాదయాత్రగా మారింది. కామారెడ్డి పట్టణ శివారులోని చిన్న మల్లారెడ్డి గ్రామ సమీపంలో బుధవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో కారు అదుపుతప్పి రోడ్డు పక్కనున్న కల్వర్టును బలంగా ఢీకొనడంతో ఎనిమిది మంది తీవ్రంగా గాయపడగా, వారిలో ముగ్గురు చిన్నారులు ఉండటం స్థానికులను కలచివేసింది. గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, రాజంపేట మండలం అరగొండ గ్రామానికి చెందిన సిద్ధిరాములు తన కుటుంబ సభ్యులతో కలిసి కామారెడ్డి శివారులోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్న పెళ్లి వేడుకకు హాజరయ్యేందుకు కారులో బయలుదేరారు. కారులో సిద్ధిరాములు, ఆయన భార్య వినోద, సోదరి, చిన్నారులు సహా మొత్తం ఎనిమిది మంది ప్రయాణిస్తున్నారు. ఫంక్షన్ హాల్కు చేరువలో ఉన్న సమయంలో చిన్న మల్లారెడ్డి శివారులో కారు ఒక్కసారిగా అదుపుతప్పి రోడ్డు పక్కనున్న కల్వర్టును ఢీకొట్టింది. ఢీకొట్టిన తీవ్రతకు కారు ముందుభాగం పూర్తిగా ధ్వంసమైపోయింది. కారులో ఉన్నవారు లోపల ఇరుక్కుపోయి తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద స్థలంలో హృదయ విదారక దృశ్యాలు ప్రమాదం జరిగిన క్షణంలో భారీ శబ్దం వినిపించడంతో పరిసర ప్రాంత ప్రజలు ఒక్కసారిగా సంఘటన స్థలానికి పరుగులు తీశారు. కారులో చిక్కుకుపోయిన చిన్నారుల రోదనలు, పెద్దల అరుపులు అక్కడున్న వారిని కంటతడి పెట్టించాయి. గాయాలతో విలవిలలాడుతున్న బాధితులను చూసి స్థానికులు వెంటనే స్పందించి కార్ తలుపులు తెరిచి ఒక్కొక్కరిని బయటకు తీసే ప్రయత్నం చేశారు. ఒకవైపు రక్తస్రావంతో బాధితులు నొప్పితో విలవిలలాడుతుండగా, మరోవైపు చిన్నారులు భయంతో కన్నీళ్లు పెట్టుకోవడం అక్కడున్న వారిని కలచివేసింది. కొందరు నీళ్లు అందించగా, మరికొందరు గాయపడిన వారికి ప్రాథమిక సహాయం అందించారు. యువకులు ధైర్యంగా ముందుకొచ్చి కారులో ఇరుక్కున్న వారిని బయటకు తీసి అంబులెన్స్లో తరలించారు. మానవత్వం చాటిన స్థానికులు ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే స్థానికులు 108 అంబులెన్స్కు సమాచారం ఇచ్చి సహాయక చర్యలు చేపట్టారు. "ఎవరు? ఎక్కడి వారు?" అని అడగకుండా బాధితుల ప్రాణాల కోసం పరితపించిన గ్రామస్తుల సేవలు ప్రశంసనీయమని ప్రత్యక్ష సాక్షులు పేర్కొన్నారు. ఆసుపత్రిలో చికిత్స గాయపడిన వారిని 108 అంబులెన్స్ ద్వారా కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో వైద్యులు ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచినట్లు సమాచారం. పోలీసులు కేసు నమోదు సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ప్రమాదానికి కారణాలపై దర్యాప్తు ప్రారంభించారు. అతివేగం, డ్రైవర్ నిర్లక్ష్యం, లేదా రోడ్డు పరిస్థితుల కారణంగా ప్రమాదం జరిగిందా అనే కోణంలో విచారణ చేపడుతున్నారు. ఆనందం నుండి ఆవేదనకు... పెళ్లి సంబరాలకు ఆనందంగా బయలుదేరిన కుటుంబం క్షణాల్లో ప్రమాదంలో చిక్కుకోవడం అందరినీ కలచివేసింది. ఒక వేడుకకు వెళ్తున్న మార్గంలో జరిగిన ఈ ఘటన కుటుంబ సభ్యుల ఆనందాన్ని కన్నీటిగా మార్చింది. "ఆపదలో మనిషికి మనిషే అండ" ఈ ఘటన మరోసారి మానవత్వాన్ని చాటింది. పరిచయం లేకపోయినా, కులమత భేదాలు లేకుండా స్థానికులు సహాయక చర్యలకు దిగడం ప్రశంసనీయం. "ప్రమాదాలు జరుగుతాయి... కానీ ఆపదలో తోటి మనిషిని ఆదుకోవడం నిజమైన మానవత్వం" అని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## నూతన అధ్యక్షులుగా నల్ల మహిపాల్ రెడ్డి ఎన్నిక



**సదాశివనగర్, మే 06 (ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ పార్టీ సదాశివనగర్ మండల అధ్యక్షులుగా నల్ల మహిపాల్ రెడ్డి. నియామకం. మండల అధ్యక్షులు మహిపాల్ రెడ్డి. మాట్లాడుతూ పార్టీకి చేస్తున్న పనులను గుర్తిస్తూ ఎల్లారెడ్డి అసెంబ్లీ ఎమ్మెల్యే మదన్మోహన్ రావు. మండల అధ్యక్షులుగా నియమించారు. కాంగ్రెస్ పార్టీ మండల పదవి బాధ్యతలు ఈరోజు ఇవ్వడం జరిగింది. నా మీద నమ్మకంతో పదవి బాధ్యతలు అప్పగించినందుకు ఎల్లవేళల పార్టీ బలోపేతనానికి పని చేస్తూ కార్యకర్తలతో అందరితో సమన్వయంగా పనిచేస్తూ అందరి సమన్వయంతో ముందుకు వెళ్తానని అన్నారు.

## రైతుల కష్టాల పట్టడం లేదు

**వరంగల్ :** వరంగల్ వేదికగా జరిగిన 'రైతు సంగ్రామ సదస్సు'లో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. వరంగల్ జిల్లా కాకతీయ పౌరుషాల గడ్డ అని కొనియాడిన కేటీఆర్, ఇక్కడి నుంచే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటాన్ని ఉద్ధృతం చేస్తామని ప్రకటించారు. నాలుగేళ్ల క్రితం వరంగల్లో కాంగ్రెస్ ప్రకటించిన 'రైతు డిక్లరేషన్' ఒక నయవంచన అని, అది కేవలం ఓట్ల కోసమే చేసిన 'కొంగజపం' అని ఆయన మండిపడ్డారు. డిక్లరేషన్లో ఇచ్చిన 34 హామీలను గాలికొదిలేశారని, వంద రోజుల్లోనే నెరవేరుస్తామని చెప్పి నెలలు గడుస్తున్నా అతీగతీ లేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ మాటలు నమ్మి ఓట్లు వేసిన రైతులు నేడు అరిగోస పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతు డిక్లరేషన్ను ఒక బోగస్ చిత్తు కాగితంగా అభివర్ణించిన కేటీఆర్... ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతు మేళాలను 'దగా మేళాలు'గా సంబోధించారు. కేసీఆర్ హయాంలో ఎకరాకు రూ. 10 వేలు అందిస్తే, రూ. 15 వేలు ఇస్తామని నమ్మబలికిన కాంగ్రెస్.. నేడు కనీసం ఉన్న సౌకర్యాలను కూడా అందించలేకపోతోందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికి 69 సార్లు ఢిల్లీకి వెళ్లారని, కానీ రాష్ట్ర రైతు ప్రయోజనాల కోసం ఒక్క పైసా కూడా తీసుకురాలేదని ఆక్షేపించారు. రైతుల సహనాన్ని పరీక్షించవద్దని, వడ్ల కొనుగోళ్లలో జాప్యం జరిగితే కాంగ్రెస్ నేతలను గ్రామాల్లో రైతులు తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని ఆయన హెచ్చరించారు.

## క్రిషాంక్ కు బెయిల్

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్కు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఇటీవల జరిగిన కొన్ని పరిణామాల నేపథ్యంలో నమోదైన కేసుల్లో ఆయనకు న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. కేసు వివరాల్లోకి వెళితే... కూకట్పల్లిలో కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాజేంద్ర కుమార్ నివాసం వద్ద గొడవ పడ్డారనే ఆరోపణలపై పోలీసులు క్రిశాంక్ను అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు. దీనికి అదనంగా, 2024లో పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్లో నమోదైన ఒక పాత కేసులో కూడా పోలీసులు పీటీ వారెంట్ జారీ చేసి ఆయనను మేడ్చల్ కోర్టులో హాజరుపరిచారు. ప్రభుత్వ వ్యతిరేక పోస్టులు పెట్టడం, అధికారులను దూషించడం వంటి అంశాలపై ఈ కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం చంచల్గూడ జైలులో ఉన్న క్రిశాంక్, వీటిపై బెయిల్ కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టులో విచారణ సందర్భంగా, రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే సెలవు రోజుల్లో కూడా పీటీ వారెంట్లు జారీ చేస్తూ తనను వేధిస్తున్నారని క్రిశాంక్ తరపు న్యాయవాదులు వాదించారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం ఆయనకు బెయిల్ మంజూరు చేస్తూ, నిబంధనల మేరకు పూచీకత్తులు సమర్పించాలని ఆదేశించింది. అంగన్వాడీలకు ఫోన్ల కొనుగోలులో జరిగిన అవకతవకలు, మంత్రులపై తాను చేసిన విమర్శల కారణంగానే తనపై అక్రమ కేసులు బనాయించారని క్రిశాంక్ ఈ సందర్భంగా ఆరోపించారు.

## చింతల్ లో సంచలనంగా మర్డర్

**హైదరాబాద్ :** హైదరాబాద్లోని జీడిమెట్ల పోలీస్టేషన్ పరిధిలో జరిగిన హత్య సంచలనంగా మారింది. హత్య జరిగిన తీరు తాజాగా సోషల్ మీడియాలో వైరల్గా మారింది. సహజీవనం చేస్తున్న వ్యక్తిని అత్యంత కిరాతకంగా నిద్రలోనే పరలోకానికి పంపేశారు తల్లీ,కొడుకులు. శవాన్ని మాయం చేసే క్రమంలో ఇంటి ఓనర్కు అనుమానం రావడంతో పోలీసులకు చిక్కారు. దీంతో మొత్తం మర్డర్ స్కెచ్ బయటపడింది. చింతల్ అంబేద్కర్ నగర్లో శివారెడ్డి అనే వ్యక్తితో పదేళ్ల క్రితం గార్లపల్లి అరుణకు పరిచయం ఏర్పడింది. బాలానగర్లోని సూర్య ఇంజనీరింగ్ వర్క్సులో ఇద్దరూ పని చేస్తుండగా ఏర్పడిన పరిచయం కాస్తా, సహజీవనం వరకూ వెళ్లింది. గత పదేళ్లుగా ఇద్దరూ కలిసే ఉంటున్నారు. శివారెడ్డితో పరిచయానికి ముందే అరుణకు, సాయిరత్నం అనే కొడుకున్నాడు. తల్లి,కొడుకూ వాళ్లు ఉంటున్న ఇంట్లోనే శివారెడ్డికి ఆశ్రయం కల్పించారు. అలా బాలానగర్ సమీపంలో ఒకే ఇంట్లో ఉంటున్న ముగ్గురూ ఇటీవల చింతల్ అంబేద్కర్ నగర్కు ఇల్లు మారారు. రోజూ మద్యం సేవించే అలవాటున్న శివారెడ్డి , తప్పతాగి ఇంటికొచ్చి అరుణను , ఆమె కుమారుడు సాయిరత్నాన్ని విపరీతంగా వేధించేవాడు. మానసికంగా , శారీరకంగా చిత్రహింసలకు గురిచేసేవాడు. అలా శివారెడ్డి వేధింపులు భరించలేని తల్లి, కొడుకులూ కలసి శివారెడ్డిని హతమార్చేందుకు ప్లాన్ చేశారు. హత్య చేయాలనుకున్న నాటి నుంచి పక్కా ప్లాన్తో ముందుకెళ్లారు తల్లీ , కొడుకులు . ముందుగా యూట్యూబ్ వీడియోలను చూసిన కొడుకు సాయిరత్నం, శివారెడ్డిని ఎలా చంపాలనేది ప్లాన్ చేశాడు. యూట్యూబ్ వీడియోల తల్లికి చూపించిన హత్యకు ప్లాన్ చెప్పాడు. గూగుల్ సహాయంతో కత్తి ఎక్కడ కొనాలి, హత్య తరువాత ఎలా తప్పించుకోవాలనేది రూట్ మ్యాప్ సైతం సిద్ధం చేసుకున్నారు. అనుకున్నది అనుకున్నట్లుగా అమలు చేసేందుకు ఈనెల 3వ తేది అర్ధరాత్రి దాటిన తరువాత, రోజూ మాదిరి తప్పతాగి ఇంటికొచ్చిన శివారెడ్డికి ఏమాత్రం అనుమానం రాకుండా , భోజనం పెట్టి పడుకోబెట్టారు. గాఢ నిద్రలో ఉన్న సమయంలో అప్పటికే కొనుగోలు చేసిన మటన్ కత్తితో, ఒకరు పట్టుకోగా, మరొకరు అత్యంత కిరాతకంగా గొంతు కోశారు. శివారెడ్డి ప్రాణాలు కోల్పోయాడని నిర్ధారించుకున్న తరువాత శవాన్ని సంచిలో మూటకట్టి, తరలించే క్రమంలో స్థానికులకు, ఇంటి యజమానికి అనుమానం రావడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. నిందితులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసిన జీడిమెట్ల పోలీసులు, మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం రిపోర్టు తరువాత నిందితులను తమ స్టైల్లో

## బిజినెస్

### మహీంద్రా రూ.33 డివిడెండ్




**న్యూఢిల్లీ :** దేశీయ ఆటోమొబైల్ దిగ్గజాల్లో ఒకటైన మహీంద్రా అండ్ మహీంద్రా ప్రోత్సాహకర ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. మార్చితో ముగిసిన మూడు నెలల కాలానికిగాను సంస్థ రూ.5,259.91 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని ఆర్జించింది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.3,541.85 కోట్ల లాభంతో పోలిస్తే 48.5 శాతం వృద్ధిని కనబరిచింది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం రూ.42,585.67 కోట్ల నుంచి రూ.54,891.55 కోట్లకు ఎగబాకినట్టు బీఎస్ఈకి సమాచారం అందించింది. మరోవైపు, 2025–26 ఆర్థిక సంవత్సరానికిగాను రూ.1,97,792.78 కోట్ల ఆదాయంపై రూ.18,621.71 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. కంపెనీ బోర్డు సమావేశమై రూ.5 ముఖ విలువ కలిగిన ప్రతిషేరుకూ రూ.33 తుది డివిడెండ్‌ను ప్రకటించింది.

### స్టార్ హెల్త్ 1,254 కోట్ల క్లెయిం సెటిల్‌మెంట్



**హైదరాబాద్ :** గడిచిన ఆర్థిక సంవత్సరంలో తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్‌లో రూ.1,254 కోట్ల విలువైన 1.8 లక్షల పాలసీలు క్లెయిం చేశామని స్టార్ హెల్త్ ఎండీ, సీఈవో ఆనంద్ రాయ్ తెలిపారు. అంతక్రితం ఏడాది చేసిన రూ.1,014 కోట్ల కంటే ఇది 24 శాతం అధికమని పేర్కొన్నారు. కంపెనీ మొత్తం వ్యాపారంలో తెలుగు రాష్ట్రాల వాటా 10 శాతంగా ఉండగా, వచ్చే మూడు నుంచి నాలుగేండ్లలో ఇది 12 శాతం నుంచి 15 శాతానికి పెరుగనున్నదని ఆశిస్తున్నట్టు చెప్పారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశవ్యాప్తంగా రూ.24 వేల కోట్ల ప్రీమియం వసూళ్లు లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పారు. ఇప్పటికే సంస్థ 35 హెల్త్ ఇన్సూరెన్స్ ప్లాన్లను విక్రయిస్తున్నది.

# వృద్ధిరేటుకు గల్ఫ్ దెబ్బ!




సమర్‌కండ్ (ఉజ్బెకిస్థాన్)/న్యూఢిల్లీ, మే 5: అమెరికా, ఇజ్రాయెల్–ఇరాన్ యుద్ధంతో పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభం.. భారత జీడీపీ వృద్ధికి అడ్డుపడుతున్నది. ఇప్పటికే ఈ మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతల వల్ల దేశంలో ఇంధన సమస్యలు తలెత్తిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఇప్పుడు ఆర్థిక వృద్ధికి సైతం ఇబ్బందులు తప్పవన్న అంచనాలు వినిపిస్తున్నాయి. ఇందులో భాగంగానే భారత జీడీపీ అంచనాలకు తాజాగా ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ఏడీబీ) కోతలు పెట్టింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2026–27) 6.3 శాతానికే పరిమితం కావచ్చని ఏడీబీ వార్షిక సమావేశం సందర్భంగా దాని ప్రధాన ఆర్థికవేత్త ఆల్బర్ట్ పార్క్ మంగళవారం ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో అన్నారు. గత నెలలో 6.9 శాతంగా ఉండొచ్చనగా.. ఇప్పుడు అందులో 0.6 శాతం తగ్గించారు. అలాగే వచ్చే ఆర్థిక సంవత్సరం (2027–28) 7.3 శాతం జీడీపీ నమోదు కావచ్చని ఏప్రిల్‌లో ఏడీబీ చెప్పింది. అయితే తాజా అంచనాలతో ఇది కూడా తగ్గిపోయే అవకాశాలే కనిపిస్తున్నాయి. దేశీయంగా ఉండే బలమైన డిమాండ్‌ను పెరుగుతున్న ద్రవ్యోల్బణం దెబ్బతీస్తుండటమే.. వృద్ధి అంచనాల తగ్గుదలకు కారణమన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

**వార్ ఎఫెక్ట్ ఇలా..**

ఈ ఏడాది ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్–ఇరాన్ యుద్ధం మొదలైంది. అంతకుముందు బ్యారెల్ బ్రెంట్ క్రూడాయిల్ ధర 70 డాలర్లే. కానీ ఇప్పుడు 40 డాలర్ల మేర పెరిగింది. ప్రస్తుతం 110 డాలర్ల వద్ద కదలాడుతున్నది. అమెరికా క్రూడ్ బెంచ్‌మార్క్ సైతం బ్యారెల్ 100 డాలర్లకుపైగా సూచిస్తున్నది. దీంతో మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతలు కొనసాగితే.. ముడి చమురు రేట్లు మరింతగా విజృంభించడం ఖాయమే. ఇక పెరుగుతున్న ముడి చమురు ధరలు.. అనుబంధ రంగాలనూ దెబ్బతీస్తున్నాయి. యుద్ధం మొదలై 2 నెలలు దాటిపోవడంతో ఇప్పటికే రిటైల్ మార్కెట్లో ఆయా ఉత్పత్తుల ధరల్ని కంపెనీలు పెంచేశాయి. వివిధ రకాల సబ్బులు, రంగులు, ఎరువుల రేట్లు ప్రత్యక్షంగా.. మిగతా వాటి ధరలు పరోక్షంగా పెరుగడంతో వినియోగదారులపై ఆ భారం పడుతున్నది. దేశీయ ఇంధన అవసరాలు దాదాపు 90 శాతం దిగుమతుల ద్వారానే తీరుతున్నాయి. ఇందులో మెజారిటీ వాటా సౌదీ అరేబియా, కువైట్, ఖతార్ తదితర గల్ఫ్ దేశాలదే. రష్యా నుంచి కూడా పెద్ద ఎత్తునే కొంటుండగా.. అమెరికా ఆంక్షలు అందుకు అడ్డుతగులుతున్నాయి.

ఈ క్రమంలో అమెరికా, ఇజ్రాయెల్–ఇరాన్ యుద్ధం.. మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి వచ్చే ముడి చమురుకు బ్రేకులు వేసింది. అమెరికాకు అండగా నిలుస్తున్నాయని పొరుగు దేశాలపై ఇరాన్ గురి పెడుతున్నది. యూఏఈ, బహ్రెయిన్, కువైట్, ఖతార్ దేశాల్లోని చమురు, గ్యాస్ ఉత్పాదక కేంద్రాలే లక్ష్యంగా దాడులు చేస్తున్నది. ముఖ్యంగా హార్ముజ్ జలసంధిలో రవాణా ఆగిపోయింది. ఈ నేపథ్యంలో ఇరాన్‌తో అమెరికా చర్చలు కొంత ఊరటనిచ్చినా.. ఆయా అంశాల్లో ఇరు దేశాల పట్టుదల పశ్చిమాసియాలో నెలకొన్న ఈ సంక్షోభం నివారణకు ప్రధాన అడ్డంకిగా మారుతున్నది. ఇది చమురు దిగుమతులపైనే ఆధారపడిన భారత్‌ను కలవరపెడుతున్న దిప్పుడు. అంతర్జాతీయంగా బ్యారెల్ ముడి చమురు ధర 10 డాలర్లు పెరిగితే.. దేశీయంగా దిగుమతి బిల్లు 17–18 బిలియన్ డాలర్లు పెరుగుతుంది మరి. అలాగే కరెంట్ ఖాతా లోటు, డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ పతనం, ద్రవ్యోల్బణం, ఆర్బీఐ వడ్డీరేట్ల పెంపు, తయారీ మందగమనం, నిరుద్యోగ సమస్యల వల్ల అంతిమంగా దేశ ఆర్థిక వృద్ధిరేటే బలవుతుందని ఎక్స్‌పర్ట్స్ అంటున్నారు.

**సంక్షోభం ముదిరితే అంతే..: సీఐఐ**

పశ్చిమాసియాలో సంక్షోభం సుదీర్ఘకాలం సాగితే సరుకు రవాణాపై భారీగా ప్రభావం పడుతుందని, ఇంధన ధరలు పెరుగుతాయని, ఇది భారత్‌కు ఆర్థికపరంగా చాలా ప్రమాదకరమని వ్యాపార, పారిశ్రామిక సంఘం సీఐఐ అధ్యక్షుడు రాజీవ్ మేమాని విశ్లేషించారు. ఈ క్రమంలోనే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం దేశ జీడీపీ వృద్ధిరేటు 6.5 శాతం దిగువకే పరిమితం కావచ్చున్న అంచనాను పీటీఐకిచ్చిన ఇంటర్వ్యూలో వెలిబుచ్చారు. కాగా, దేశంలో వ్యాపార నిర్వహణను సులభతరం చేయాలని, న్యాయపరమైన సంస్కరణలను తేవాలని సూచించారు. ఆర్బీఐ ద్రవ్య విధానంపై మాట్లాడుతూ.. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థ (ఎంఎస్ఎంఈ)లకు రుణ లభ్యత మరింతగా పెరుగాల్సిన అవసరం ఉందన్నారు. 'ఈ ఆర్థిక సంవత్సరం భారత్‌లో ద్రవ్యోల్బణం 6.9 శాతంగా నమోదు కావచ్చు. దేశ జీడీపీ 0.6 శాతం తగ్గిపోయే వీలున్నది. భారతీయ ఇంధన అవసరాలు దిగుమతుల ద్వారానే ఎక్కువగా తీరుతున్న నేపథ్యంలో మిడిల్ ఈస్ట్ దేశాల్లో యుద్ధం ప్రభావితం చేస్తున్నది మరి. సరఫరా తగ్గితే పెట్రోల్, డీజిల్, గ్యాస్ రేట్లు ఎగబాకడం ఖాయం. ముఖ్యంగా పెరిగే ఎరువుల ధరలు.. రైతుల వినియోగ సామర్థ్యాన్ని తగ్గిస్తాయి. పంట సాగు, దిగుబడులు కూడా పడిపోవచ్చు. ఇదే జరిగితే ఆహార ద్రవ్యోల్బణం విజృంభిస్తుంది. తుదకు అన్ని రంగాలు ప్రభావితమై వృద్ధిరేటు పతనమే.

# టాప్ లేపిన రైజర్స్



సన్‌రైజర్స్ హైదరాబాద్ దుమ్మురేపింది. సొంతగడ్డపై అదిరే బ్యాటింగ్.. సూపర్ బౌలింగ్.. చక్కటి ఫీల్డింగ్‌తో పంజాబ్ కింగ్స్‌పై పంజా విసిరింది. పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి దూసుకెళ్లింది. సొంతగడ్డపై నాలుగో విజయం, మొత్తంగా సీజన్‌లో ఏడో గెలుపుతో 14 పాయింట్లు సాధించిన ఆ జట్టు పేఆఫ్స్ బెర్తుకు చేరువైంది. మొదటి ఏడు మ్యాచ్‌ల్లో అజేయంగా నిలిచిన పంజాబ్‌కు వరుసగా ఇది మూడో ఓటమి. ఈ మ్యాచ్ మొత్తంలో కూపర్ కనోలీ సెంచరీ ఒక్కటే పంజాబ్‌కు సానుకూలాంశం.

సొంతగడ్డపై సన్‌రైజర్స్ అదరగొట్టింది. గత మ్యాచ్ ఓటమి నుంచి పాఠాలు నేర్చుకున్న కమిన్స్ సేన ఆల్‌రౌండ్ ఆటతో సత్తాచాటింది. బుధవారం ఉప్పల్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ 33 పరుగుల తేడాతో పంజాబ్‌ను ఓడించింది. ఇషాన్ కిషన్ (55; 32 బంతుల్లో 2x4, 4x6), హెన్రిచ్ క్లాసెన్ (69; 43 బంతుల్లో 3x4, 4x6) అర్ధసెంచరీలకు.. అభిషేక్ శర్మ (35; 13 బంతుల్లో 2x4, 4x6), ట్రావిస్ హెడ్ (38; 19 బంతుల్లో 3x4, 3x6), నితీశ్‌కుమార్‌రెడ్డి (29 నాటౌట్; 13 బంతుల్లో 2x4, 2x6) మెరుపులు తోడవడంతో మొదట సన్‌రైజర్స్ 4 వికెట్లకు 235 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం ఆతిథ్య జట్టు బౌలింగ్, ఫీల్డింగ్ ముందు పంజాబ్ తేలిపోయింది. 7 వికెట్లకు 202 పరుగులు చేయగలిగింది. ఒంటరి పోరాటం చేసిన కూపర్ కనోలీ (107 నాటౌట్; 59 బంతుల్లో 7x4, 8x6) శతకంతో అజేయంగా నిలిచాడు.

కనోలీ 107 నాటౌట్; 59 బంతుల్లో 7x4, 8x6

**ఆరంభంలోనే తేలిపోయింది:**

దిల్లీ క్యాపిటల్స్‌పై 265 పరుగుల లక్ష్యాన్ని 18.5 ఓవర్లలోనే ఛేదించి ఐపీఎల్‌లో చరిత్ర సృష్టించిన పంజాబ్.. స్థాయికి తగ్గ ప్రదర్శన చేస్తే 236 పరుగుల భారీ లక్ష్యం కష్టమేమీ కాదు. అయితే గత రెండు మ్యాచ్‌ల్లో ఓటమితో ఆత్మవిశ్వాసం సన్నగిల్లిన పంజాబ్.. స్థాయికి తగ్గట్లు ఆడలేకపోయింది. పదునైన బౌలింగ్.. మెరుగైన ఫీల్డింగ్‌తో సన్‌రైజర్స్ తమ ప్రణాళికల్ని పక్కాగా అమలు చేసింది. పంజాబ్ ఫీల్డర్ల మాదిరిగా సన్‌రైజర్స్ మైదానంలో తప్పులు చేయకపోవడంతో ఆ జట్టుకు మొదటి ఓవర్లోనే కష్టాలు మొదలయ్యాయి. తొలి ఓవర్ చివరి బంతికి ప్రియాంశ్ ఆర్య (1).. రెండో ఓవర్ మొదటి డెలివరీకి ప్రభ్‌సిమ్రన్‌సింగ్ (3) పెవిలియన్ బాటపట్టడంతో పంజాబ్ కోలుకోలేకపోయింది. భారీ లక్ష్య ఛేదనలో ఓపెనర్లిద్దరూ మొదటి ఏడు బంతుల్లోనే ఔటవడం పంజాబ్‌ను ఆత్మరక్షణలోకి నెట్టేసింది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (5) కూడా ఎక్కువసేపు క్రీజులో నిలవకపోవడంతో పంజాబ్స్ ఓటమి ఖాయమైపోయింది. కమిన్స్ (2/34), నితీశ్ (1/11), ఇషాన్ మలింగ (1/36) మొదటి నాలుగు ఓవర్లలో 3 వికెట్లు పడగొట్టడంతో మ్యాచ్ సన్‌రైజర్స్ వైపు మొగ్గింది. మార్కస్ స్టొయినిస్ (28; 14 బంతుల్లో 3x4, 2x6) బ్యాట్ ఝుళిపించినా.. అదీ కొద్దిసేపే. అతడిని స్పిన్నర్ శివాంగ్‌కుమార్ (2/45) బోల్తా కొట్టించాడు. అయితే ఓవైపు వికెట్లు పడుతున్నా.. మరో ఎండ్‌లో కనోలీ చెలరేగాడు. సూర్యాంశ్ షెడ్గె (25; 17 బంతుల్లో 1x4, 2x6) అతడికి కాసేపు సహకరించాడు. కానీ షెడ్గె ఔటయ్యాక పంజాబ్ క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది. కానీ కనోలీ చివరి వరకు ధాటిని కొనసాగించి సెంచరీ పూర్తి చేశాడు. ఓటమి అంతరాన్నీ తగ్గించాడు.

క్లాసెన్ 69; 43 బంతుల్లో 3x4, 4x6

**సన్‌రైజర్స్ పరుగుల పంట**

మొదట టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్.. ఉప్పల్‌లో తమకు అచ్చొచ్చిన పిచ్‌పై పరుగుల పంట పండించుకుంది. ఫ్లాట్ పిచ్.. పరిస్థితులు అనుకూలంగా ఉండటంతో బ్యాటర్లు రెచ్చిపోయారు. పంజాబ్ ఫీల్డర్ల వైఫల్యాలు కూడా తోడవడంతో మరింతగా చెలరేగారు. అర్ష్‌దీప్ ఇన్నింగ్స్ తొలి ఓవర్ రెండో బంతికే సిక్సర్‌తో ఖాతా తెరిచిన అభిషేక్ (35; 13 బంతుల్లో 2x4, 4x6).. యాన్సెన్ బౌలింగ్‌లో విధ్వంసం సృష్టించాడు. రెండు సిక్సర్లు, రెండు ఫోర్లతో 21 పరుగులు పిండుకున్నాడు. అభిషేక్ నుంచి స్ఫూర్తి పొందిన ట్రావిస్ హెడ్ (38; 19 బంతుల్లో 3x4, 3x6) కూడా బ్యాట్‌కు పని చెప్పాడు. అర్ష్‌దీప్ ఓవర్లో రెండు సిక్సర్లు, ఒక బౌండరీతో 16 పరుగులు సాధించాడు. ఫెర్గూసన్ (1/41) బౌలింగ్‌లో భారీషాట్‌కు ప్రయత్నించిన అభిషేక్.. శ్రేయస్ అయ్యర్ చేతికి చిక్కినా, సన్‌రైజర్స్ జోరు ఆగలేదు. పవర్ ప్లేలో 79/1తో పటిష్ఠ స్థితిలో నిలిచిన సన్‌రైజర్స్.. 8.1 ఓవర్లలో 100 పరుగుల మైలురాయిని అందుకుంది. పంజాబ్ చెత్త ఫీల్డింగ్ సన్‌రైజర్స్‌కు బాగా కలిసొచ్చింది. ఇషాన్ మూడుసార్లు (9, 18, 20 వ్యక్తిగత స్కోర్ల వద్ద) ఔటయ్యే ప్రమాదం నుంచి బయటపడ్డాడు. కనోలీ, ఫెర్గూసన్ సులువైన క్యాచ్‌లను నేలపాలు చేయగా.. ప్రభ్‌సిమ్రన్ స్టంపింగ్ అవకాశాన్ని వదిలేశాడు. క్లాసెన్ 9 పరుగుల వద్ద ఉన్నప్పుడు చాహల్ బౌలింగ్‌లో శశాంక్‌సింగ్ సునాయాస క్యాచ్‌ను విడిచిపెట్టాడు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకున్న ఇషాన్, క్లాసెన్ ఆకాశమే హద్దుగా చెలరేగారు. ఇషాన్ 28 బంతుల్లో.. క్లాసెన్ 32 డెలివరీలలో అర్ధసెంచరీలు సాధించారు. 17.1 ఓవర్లలోనే సన్‌రైజర్స్ 200 పరుగులకు చేరుకుంది. 250 స్కోరు ఖాయమనుకున్న సమయంలో ఫెర్గూసన్, అర్ష్‌దీప్, వైశాక్ చివరి మూడు ఓవర్లలో కట్టుదిట్టంగా బంతులేయడంతో సన్‌రైజర్స్ అనుకున్న దాని కంటే తక్కువ స్కోర్‌చేసింది. వైశాక్ చివరి ఓవర్లో ఆఖరి బంతికి ముందు స్టేడియంలో ఒక ఫ్లడ్‌లైట్ నిలిచిపోవడంతో ఆటకు కొద్దిసేపు అంతరాయం కలిగింది. అప్పటికే ఆ ఓవర్లో సిక్సర్, ఫోర్ కొట్టిన క్లాసెన్.. చివరి బంతికి క్యాచౌట్ అయ్యాడు.

సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇన్నింగ్స్: అభిషేక్ (సి) శ్రేయస్ (బి) ఫెర్గూసన్ 35; హెడ్ (సి) యాన్సెన్ (బి) చాహల్ 38; ఇషాన్ (సి) సూర్యాంశ్ (బి) అర్ష్‌దీప్ 55; క్లాసెన్ (సి) యాన్సెన్ (బి) వైశాక్ 69; నితీశ్ 29 నాటౌట్; ఎక్స్‌ట్రాలు 9 మొత్తం: (20 ఓవర్లలో 4 వికెట్లకు) 235; వికెట్ల పతనం: 1-54, 2-84, 3-172, 4-235; బౌలింగ్: అర్ష్‌దీప్ 4-0-43-1; యాన్సెన్ 4-0-61-0; ఫెర్గూసన్ 4-0-41-1; చాహల్ 4-0-32-1; విజయ్‌కుమార్ వైశాక్ 4-0-54-1

పంజాబ్ ఇన్నింగ్స్: ప్రియాంశ్ ఆర్య (సి) మలింగ (బి) కమిన్స్ 1; ప్రభ్‌సిమ్రన్ (సి) కమిన్స్ (బి) నితీశ్‌కుమార్ 3; కనోలీ నాటౌట్ 107; శ్రేయస్ (సి) కమిన్స్ (బి) మలింగ 5; స్టొయినిస్ (సి) ఇషాన్ (బి) శివాంగ్ 28; సూర్యాంశ్ (సి) అభిషేక్ (బి) కమిన్స్ 25; శశాంక్ (సి) నితీశ్ (బి) సకిబ్ 4; యాన్సెన్ (సి) హర్ష్ దూబె (బి) శివాంగ్ 19; వైశాక్ నాటౌట్ 1; ఎక్స్‌ట్రాలు 9; మొత్తం: (20 ఓవర్లలో 7 వికెట్లకు) 202; వికెట్ల పతనం: 1-4, 2-4, 3-23, 4-63, 5-110, 6-119, 7-187; బౌలింగ్: కమిన్స్ 4-0-34-2; నితీశ్‌కుమార్ 2-0-11-1; మలింగ 4-0-36-1; సకిబ్ 4-0-40-1; శివాంగ్ 4-0-45-2; హర్ష్ దూబె 2-0-36-0

## బిజినెస్

### మహీంద్రా రూ.33 డివిడెండ్




**న్యూఢిల్లీ :** దేశీయ ఆటోమొబైల్ దిగ్గజాల్లో ఒకటైన మహీంద్రా అండ్ మహీంద్రా ప్రోత్సాహకర ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. మార్చితో ముగిసిన మూడు నెలల కాలానికిగాను సంస్థ రూ.5,259.91 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని ఆర్జించింది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.3,541.85 కోట్ల లాభంతో పోలిస్తే 48.5 శాతం వృద్ధిని కనబరిచింది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం రూ.42,585.67 కోట్ల నుంచి రూ.54,891.55 కోట్లకు ఎగబాకినట్టు బీఎస్ఈకి సమాచారం అందించింది. మరోవైపు, 2025-26 ఆర్థిక సంవత్సరానికిగాను రూ.1,97,792.78 కోట్ల ఆదాయంపై రూ.18,621.71 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. కంపెనీ బోర్డు సమావేశమై రూ.5 ముఖ విలువ కలిగిన ప్రతిషేరుకూ రూ.33 తుది డివిడెండ్‌ను ప్రకటించింది.

### స్టార్ హెల్త్ 1,254 కోట్ల క్లెయిం సెటిల్‌మెంట్



**హైదరాబాద్ :** గడిచిన ఆర్థిక సంవత్సరంలో తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్‌లో రూ.1,254 కోట్ల విలువైన 1.8 లక్షల పాలసీలు క్లెయిం చేశామని స్టార్ హెల్త్ ఎండీ, సీఈవో ఆనంద్ రాయ్ తెలిపారు. అంతక్రితం ఏడాది చేసిన రూ.1,014 కోట్ల కంటే ఇది 24 శాతం అధికమని పేర్కొన్నారు. కంపెనీ మొత్తం వ్యాపారంలో తెలుగు రాష్ట్రాల వాటా 10 శాతంగా ఉండగా, వచ్చే మూడు నుంచి నాలుగేండ్లలో ఇది 12 శాతం నుంచి 15 శాతానికి పెరుగనున్నదని ఆశిస్తున్నట్టు చెప్పారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశవ్యాప్తంగా రూ.24 వేల కోట్ల ప్రీమియం వసూళ్లు లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పారు. ఇప్పటికే సంస్థ 35 హెల్త్ ఇన్సూరెన్స్ ప్లాన్లను విక్రయిస్తున్నది.

# వృద్ధిరేటుకు గల్ఫ్ దెబ్బ!




సమర్‌కండ్ (ఉజ్బెకిస్థాన్)/న్యూఢిల్లీ, మే 5: అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంతో పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభం.. భారత జీడీపీ వృద్ధికి అడ్డుపడుతున్నది. ఇప్పటికే ఈ మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతల వల్ల దేశంలో ఇంధన సమస్యలు తలెత్తిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఇప్పుడు ఆర్థిక వృద్ధికి సైతం ఇబ్బందులు తప్పవన్న అంచనాలు వినిపిస్తున్నాయి. ఇందులో భాగంగానే భారత జీడీపీ అంచనాలకు తాజాగా ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ఏడీబీ) కోతలు పెట్టింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2026-27) 6.3 శాతానికే పరిమితం కావచ్చని ఏడీబీ వార్షిక సమావేశం సందర్భంగా దాని ప్రధాన ఆర్థికవేత్త ఆల్బర్ట్ పార్క్ మంగళవారం ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో అన్నారు. గత నెలలో 6.9 శాతంగా ఉండొచ్చనగా.. ఇప్పుడు అందులో 0.6 శాతం తగ్గించారు. అలాగే వచ్చే ఆర్థిక సంవత్సరం (2027-28) 7.3 శాతం జీడీపీ నమోదు కావచ్చని ఏప్రిల్‌లో ఏడీబీ చెప్పింది. అయితే తాజా అంచనాలతో ఇది కూడా తగ్గిపోయే అవకాశాలే కనిపిస్తున్నాయి. దేశీయంగా ఉండే బలమైన డిమాండ్‌ను పెరుగుతున్న ద్రవ్యోల్బణం దెబ్బతీస్తుండటమే.. వృద్ధి అంచనాల తగ్గుదలకు కారణమన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

**వార్ ఎఫెక్ట్ ఇలా..**

ఈ ఏడాది ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం మొదలైంది. అంతకుముందు బ్యారెల్ బ్రెంట్ క్రూడాయిల్ ధర 70 డాలర్లే. కానీ ఇప్పుడు 40 డాలర్ల మేర పెరిగింది. ప్రస్తుతం 110 డాలర్ల వద్ద కదలాడుతున్నది. అమెరికా క్రూడ్ బెంచ్‌మార్క్ సైతం బ్యారెల్ 100 డాలర్లకుపైగా సూచిస్తున్నది. దీంతో మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతలు కొనసాగితే.. ముడి చమురు రేట్లు మరింతగా విజృంభించడం ఖాయమే. ఇక పెరుగుతున్న ముడి చమురు ధరలు.. అనుబంధ రంగాలనూ దెబ్బతీస్తున్నాయి. యుద్ధం మొదలై 2 నెలలు దాటిపోవడంతో ఇప్పటికే రిటైల్ మార్కెట్లో ఆయా ఉత్పత్తుల ధరల్ని కంపెనీలు పెంచేశాయి. వివిధ రకాల సబ్బులు, రంగులు, ఎరువుల రేట్లు ప్రత్యక్షంగా.. మిగతా వాటి ధరలు పరోక్షంగా పెరగడంతో వినియోగదారులపై ఆ భారం పడుతున్నది. దేశీయ ఇంధన అవసరాలు దాదాపు 90 శాతం దిగుమతుల ద్వారానే తీరుతున్నాయి. ఇందులో మెజారిటీ వాటా సౌదీ అరేబియా, కువైట్, ఖతార్ తదితర గల్ఫ్ దేశాలదే. రష్యా నుంచి కూడా పెద్ద ఎత్తునే కొంటుండగా.. అమెరికా ఆంక్షలు అందుకు అడ్డుతగులుతున్నాయి.

ఈ క్రమంలో అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం.. మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి వచ్చే ముడి చమురుకు బ్రేకులు వేసింది. అమెరికాకు అండగా నిలుస్తున్నాయని పొరుగు దేశాలపై ఇరాన్ గురి పెడుతున్నది. యూఏఈ, బహ్రెయిన్, కువైట్, ఖతార్ దేశాల్లోని చమురు, గ్యాస్ ఉత్పాదక కేంద్రాలే లక్ష్యంగా దాడులు చేస్తున్నది. ముఖ్యంగా హొర్ముజ్ జలసంధిలో రవాణా ఆగిపోయింది. ఈ నేపథ్యంలో ఇరాన్‌తో అమెరికా చర్చలు కొంత ఊరటనిచ్చినా.. ఆయా అంశాల్లో ఇరు దేశాల పట్టుదల పశ్చిమాసియాలో నెలకొన్న ఈ సంక్షోభం నివారణకు ప్రధాన అడ్డంకిగా మారుతున్నది. ఇది చమురు దిగుమతులపైనే ఆధారపడిన భారత్‌ను కలవరపెడుతున్న దిప్పుడు. అంతర్జాతీయంగా బ్యారెల్ ముడి చమురు ధర 10 డాలర్లు పెరిగితే.. దేశీయంగా దిగుమతి బిల్లు 17-18 బిలియన్ డాలర్లు పెరుగుతుంది మరి. అలాగే కరెంట్ ఖతా లోటు, డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ పతనం, ద్రవ్యోల్బణం, ఆర్బీఐ వడ్డీరేట్ల పెంపు, తయారీ మందగమనం, నిరుద్యోగ సమస్యల వల్ల అంతిమంగా దేశ ఆర్థిక వృద్ధిరేటే బలవుతుందని ఎక్స్‌పర్ట్స్ అంటున్నారు.

**సంక్షోభం ముదిరితే అంతే..: సీఐఐ**

పశ్చిమాసియాలో సంక్షోభం సుదీర్ఘకాలం సాగితే సరుకు రవాణాపై భారీగా ప్రభావం పడుతుందని, ఇంధన ధరలు పెరుగుతాయని, ఇది భారత్‌కు ఆర్థికపరంగా చాలా ప్రమాదకరమని వ్యాపార, పారిశ్రామిక సంఘం సీఐఐ అధ్యక్షుడు రాజీవ్ మేమాని విశ్లేషించారు. ఈ క్రమంలోనే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం దేశ జీడీపీ వృద్ధిరేటు 6.5 శాతం దిగువకే పరిమితం కావచ్చన్న అంచనాను పీటీఐకిచ్చిన ఇంటర్వ్యూలో వెలిబుచ్చారు. కాగా, దేశంలో వ్యాపార నిర్వహణను సులభతరం చేయాలని, న్యాయపరమైన సంస్కరణలను తేవాలని సూచించారు. ఆర్బీఐ ద్రవ్య విధానంపై మాట్లాడుతూ.. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థ (ఎంఎస్‌ఎంఈ)లకు రుణ లభ్యత మరింతగా పెరుగాల్సిన అవసరం ఉందన్నారు. 'ఈ ఆర్థిక సంవత్సరం భారత్‌లో ద్రవ్యోల్బణం 6.9 శాతంగా నమోదు కావచ్చు. దేశ జీడీపీ 0.6 శాతం తగ్గిపోయే వీలున్నది. భారతీయ ఇంధన అవసరాలు దిగుమతుల ద్వారానే ఎక్కువగా తీరుతున్న నేపథ్యంలో మిడిల్ ఈస్ట్ దేశాల్లో యుద్ధం ప్రభావితం చేస్తున్నది మరి. సరఫరా తగ్గితే పెట్రోల్, డీజిల్, గ్యాస్ రేట్లు ఎగబాకడం ఖాయం. ముఖ్యంగా పెరిగే ఎరువుల ధరలు.. రైతుల వినియోగ సామర్థ్యాన్ని తగ్గిస్తాయి. పంట సాగు, దిగుబడులు కూడా పడిపోవచ్చు. ఇదే జరిగితే ఆహార ద్రవ్యోల్బణం విజృంభిస్తుంది. తుదకు అన్ని రంగాలు ప్రభావితమై వృద్ధిరేటు పతనమే.

# టాప్ లేపిన రైజర్స్



సన్‌రైజర్స్ హైదరాబాద్ దుమ్మురేపింది. సొంతగడ్డపై అదిరే బ్యాటింగ్.. సూపర్ బౌలింగ్.. చక్కటి ఫీల్డింగ్‌తో పంజాబ్ కింగ్స్‌పై పంజా విసిరింది. పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి దూసుకెళ్లింది. సొంతగడ్డపై నాలుగో విజయం, మొత్తంగా సీజన్‌లో ఏడో గెలుపుతో 14 పాయింట్లు సాధించిన ఆ జట్టు పేఆఫ్స్ బెర్తుకు చేరువైంది. మొదటి ఏడు మ్యాచ్‌ల్లో అజేయంగా నిలిచిన పంజాబ్‌కు వరుసగా ఇది మూడో ఓటమి. ఈ మ్యాచ్ మొత్తంలో కూపర్ కనోలీ సెంచరీ ఒక్కటే పంజాబ్‌కు సానుకూలాంశం.

సొంతగడ్డపై సన్‌రైజర్స్ అదరగొట్టింది. గత మ్యాచ్ ఓటమి నుంచి పాఠాలు నేర్చుకున్న కమిన్స్ సేన ఆల్‌రౌండ్ ఆటతో సత్తాచాటింది. బుధవారం ఉప్పల్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ 33 పరుగుల తేడాతో పంజాబ్‌ను ఓడించింది. ఇషాన్ కిషన్ (55; 32 బంతుల్లో 2x4, 4x6), హెన్రిచ్ క్లాసెన్ (69; 43 బంతుల్లో 3x4, 4x6) అర్ధసెంచరీలకు.. అభిషేక్ శర్మ (35; 13 బంతుల్లో 2x4, 4x6), ట్రావిస్ హెడ్ (38; 19 బంతుల్లో 3x4, 3x6), నితీశ్‌కుమార్‌రెడ్డి (29 నాటౌట్; 13 బంతుల్లో 2x4, 2x6) మెరుపులు తోడవడంతో మొదట సన్‌రైజర్స్ 4 వికెట్లకు 235 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం ఆతిథ్య జట్టు బౌలింగ్, ఫీల్డింగ్ ముందు పంజాబ్ తేలిపోయింది. 7 వికెట్లకు 202 పరుగులు చేయగలిగింది. ఒంటరి పోరాటం చేసిన కూపర్ కనోలీ (107 నాటౌట్; 59 బంతుల్లో 7x4, 8x6) శతకంతో అజేయంగా నిలిచాడు.

కనోలీ 107 నాటౌట్; 59 బంతుల్లో 7x4, 8x6

**ఆరంభంలోనే తేలిపోయింది:**

ఢిల్లీ క్యాపిటల్స్‌పై 265 పరుగుల లక్ష్యాన్ని 18.5 ఓవర్లలోనే ఛేదించి ఐపీఎల్‌లో చరిత్ర సృష్టించిన పంజాబ్.. స్థాయికి తగ్గ ప్రదర్శన చేస్తే 236 పరుగుల భారీ లక్ష్యం కష్టమేమీ కాదు. అయితే గత రెండు మ్యాచ్‌ల్లో ఓటమితో ఆత్మవిశ్వాసం సన్నగిల్లిన పంజాబ్.. స్థాయికి తగ్గట్లు ఆడలేకపోయింది. పదునైన బౌలింగ్.. మెరుగైన ఫీల్డింగ్‌తో సన్‌రైజర్స్ తమ ప్రణాళికల్ని పక్కాగా అమలు చేసింది. పంజాబ్ ఫీల్డర్ల మాదిరిగా సన్‌రైజర్స్ మైదానంలో తప్పులు చేయకపోవడంతో ఆ జట్టుకు మొదటి ఓవర్లోనే కష్టాలు మొదలయ్యాయి. తొలి ఓవర్ చివరి బంతికి ప్రియాంశ్ ఆర్య (1).. రెండో ఓవర్ మొదటి డెలివరీకి ప్రభ్‌సిమ్రన్‌సింగ్ (3) పెవిలియన్ బాటపట్టడంతో పంజాబ్ కోలుకోలేకపోయింది. భారీ లక్ష్య ఛేదనలో ఓపెనర్లిద్దరూ మొదటి ఏడు బంతుల్లోనే ఔటవడం పంజాబ్‌ను ఆత్మరక్షణలోకి నెట్టేసింది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (5) కూడా ఎక్కువసేపు క్రీజులో నిలవకపోవడంతో పంజాబ్స్ ఓటమి ఖాయమైపోయింది. కమిన్స్ (2/34), నితీశ్ (1/11), ఇషాన్ మలింగ (1/36) మొదటి నాలుగు ఓవర్లలో 3 వికెట్లు పడగొట్టడంతో మ్యాచ్ సన్‌రైజర్స్ వైపు మొగ్గింది. మార్కస్ స్టొయినిస్ (28; 14 బంతుల్లో 3x4, 2x6) బ్యాట్ ఝుళిపించినా.. అదీ కొద్దిసేపే. అతడిని స్పిన్నర్ శివాంగ్‌కుమార్ (2/45) బోల్తా కొట్టించాడు. అయితే ఓవైపు వికెట్లు పడుతున్నా.. మరో ఎండ్‌లో కనోలీ చెలరేగాడు. సూర్యాంశ్ షెడ్జే (25; 17 బంతుల్లో 1x4, 2x6) అతడికి కాసేపు సహకరించాడు. కానీ షెడ్జే ఔటయ్యాక పంజాబ్ క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది. కానీ కనోలీ చివరి వరకు ధాటిని కొనసాగించి సెంచరీ పూర్తి చేశాడు. ఓటమి అంతరాన్నీ తగ్గించాడు.

క్లాసెన్ 69; 43 బంతుల్లో 3x4, 4x6

**సన్‌రైజర్స్ పరుగుల పంట**

మొదట టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్.. ఉప్పల్‌లో తమకు అచ్చొచ్చిన పిచ్‌పై పరుగుల పంట పండించుకుంది. ఫ్లాట్ పిచ్.. పరిస్థితులు అనుకూలంగా ఉండటంతో బ్యాటర్లు రెచ్చిపోయారు. పంజాబ్ ఫీల్డర్ల వైఫల్యాలు కూడా తోడవడంతో మరింతగా చెలరేగారు. అర్ష్‌దీప్ ఇన్నింగ్స్ తొలి ఓవర్ రెండో బంతికే సిక్సర్‌తో ఖాతా తెరిచిన అభిషేక్ (35; 13 బంతుల్లో 2x4, 4x6).. యాన్సెన్ బౌలింగ్‌లో విధ్వంసం సృష్టించాడు. రెండు సిక్సర్లు, రెండు ఫోర్లతో 21 పరుగులు పిండుకున్నాడు. అభిషేక్ నుంచి స్ఫూర్తి పొందిన ట్రావిస్ హెడ్ (38; 19 బంతుల్లో 3x4, 3x6) కూడా బ్యాట్‌కు పని చెప్పాడు. అర్ష్‌దీప్ ఓవర్లో రెండు సిక్సర్లు, ఒక బౌండరీతో 16 పరుగులు సాధించాడు. ఫెర్గూసన్ (1/41) బౌలింగ్‌లో భారీషాట్‌కు ప్రయత్నించిన అభిషేక్.. శ్రేయస్ అయ్యర్ చేతికి చిక్కినా, సన్‌రైజర్స్ జోరు ఆగలేదు. పవర్ ప్లేలో 79/1తో పటిష్ఠ స్థితిలో నిలిచిన సన్‌రైజర్స్.. 8.1 ఓవర్లలో 100 పరుగుల మైలురాయిని అందుకుంది. పంజాబ్ చెత్త ఫీల్డింగ్ సన్‌రైజర్స్‌కు బాగా కలిసొచ్చింది. ఇషాన్ మూడుసార్లు (9, 18, 20 వ్యక్తిగత స్కోర్ల వద్ద) ఔటయ్యే ప్రమాదం నుంచి బయటపడ్డాడు. కనోలీ, ఫెర్గూసన్ సులువైన క్యాచ్‌లను నేలపాలు చేయగా.. ప్రభ్‌సిమ్రన్ స్టంపింగ్ అవకాశాన్ని వదిలేశాడు. క్లాసెన్ 9 పరుగుల వద్ద ఉన్నప్పుడు చాహల్ బౌలింగ్‌లో శశాంక్‌సింగ్ సునాయాస క్యాచ్‌ను విడిచిపెట్టాడు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకున్న ఇషాన్, క్లాసెన్ ఆకాశమే హద్దుగా చెలరేగారు. ఇషాన్ 28 బంతుల్లో.. క్లాసెన్ 32 డెలివరీలలో అర్ధసెంచరీలు సాధించారు. 17.1 ఓవర్లలోనే సన్‌రైజర్స్ 200 పరుగులకు చేరుకుంది. 250 స్కోరు ఖాయమనుకున్న సమయంలో ఫెర్గూసన్, అర్ష్‌దీప్, వైశాక్ చివరి మూడు ఓవర్లలో కట్టుదిట్టంగా బంతులేయడంతో సన్‌రైజర్స్ అనుకున్న దాని కంటే తక్కువ స్కోరేచేసింది. వైశాక్ చివరి ఓవర్లో ఆఖరి బంతికి ముందు స్టేడియంలో ఒక ఫ్లడ్‌లైట్ నిలిచిపోవడంతో ఆటకు కొద్దిసేపు అంతరాయం కలిగింది. అప్పటికే ఆ ఓవర్లో సిక్సర్, ఫోర్ కొట్టిన క్లాసెన్.. చివరి బంతికి క్యాచౌట్ అయ్యాడు.

సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇన్నింగ్స్: అభిషేక్ (సి) శ్రేయస్ (బి) ఫెర్గూసన్ 35; హెడ్ (సి) యాన్సెన్ (బి) చాహల్ 38; ఇషాన్ (సి) సూర్యాంశ్ (బి) అర్ష్‌దీప్ 55; క్లాసెన్ (సి) యాన్సెన్ (బి) వైశాక్ 69; నితీశ్ 29 నాటౌట్; ఎక్స్‌ట్రాలు 9 మొత్తం: (20 ఓవర్లలో 4 వికెట్లకు) 235; వికెట్ల పతనం: 1-54, 2-84, 3-172, 4-235; బౌలింగ్: అర్ష్‌దీప్ 4-0-43-1; యాన్సెన్ 4-0-61-0; ఫెర్గూసన్ 4-0-41-1; చాహల్ 4-0-32-1; విజయ్‌కుమార్ వైశాక్ 4-0-54-1

పంజాబ్ ఇన్నింగ్స్: ప్రియాంశ్ ఆర్య (సి) మలింగ (బి) కమిన్స్ 1; ప్రభ్‌సిమ్రన్ (సి) కమిన్స్ (బి) నితీశ్‌కుమార్ 3; కనోలీ నాటౌట్ 107; శ్రేయస్ (సి) కమిన్స్ (బి) మలింగ 5; స్టొయినిస్ (సి) ఇషాన్ (బి) శివాంగ్ 28; సూర్యాంశ్ (సి) అభిషేక్ (బి) కమిన్స్ 25; శశాంక్ (సి) నితీశ్ (బి) సకిబ్ 4; యాన్సెన్ (సి) హర్ష్ దూబె (బి) శివాంగ్ 19; వైశాక్ నాటౌట్ 1; ఎక్స్‌ట్రాలు 9; మొత్తం: (20 ఓవర్లలో 7 వికెట్లకు) 202; వికెట్ల పతనం: 1-4, 2-4, 3-23, 4-63, 5-110, 6-119, 7-187; బౌలింగ్: కమిన్స్ 4-0-34-2; నితీశ్‌కుమార్ 2-0-11-1; మలింగ 4-0-36-1; సకిబ్ 4-0-40-1; శివాంగ్ 4-0-45-2; హర్ష్ దూబె 2-0-36-0

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967